## తప్పు మీది కాదు... ఈవీఎంలది: రోజా

వైసీపీ నేత, మాజీ మంత్రి రోజా కూటమి ప్రభుత్వంపై విమర్శనాస్త్రాలు సంధించారు. రాష్ట్రంలో వైద్య కళాశాలలకు మంగళం పాడేశారని, రైతు భరోసా కేంద్రాలను కూడా ఎత్తివేస్తున్నారని, ఇప్పుడు పాఠశాలల వంతు వచ్చిందని పేర్కొన్నారు. అయినా, విద్య ప్రభుత్వ బాధ్యత కాదు అని మీరు ముందే చెప్పారు లెండి... తప్పు మీది కాదు, తప్పంతా ఈవీఎంలదే అని ఎద్దేవా చేశారు.

# నిజం చెప్తుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

## త్రిభాషా విధానంలో తప్పేముంది?

నేడు అసెంబ్లీ సమావేశాల్లో జరిగిన లఘు చర్చలో 'స్వర్ణాంధ్ర విజన్-2047'లో భాగంగా రూపొందించిన నియోజకవర్గాల-2047 విజన్ డాక్యుమెంట్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆవిష్కరించి, ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా చంద్రబాబు, వివాదాస్పదంగా మారిన త్రిభాషా విధానం అంశంపై తమ వైఖరి వెల్లడించారు. త్రిభాషా విధానంలో తప్పేమీ లేదని అన్నారు.

సూర్యాపేట | మంగళవారం | 18-03-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక: 28 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## శాసనసభలో కీలక బిల్లులను ప్రవేశపెట్టిన ప్రభుత్వం



హైదరాబాద్,మార్చి17,(నిజం చెపుతాం) తెలంగాణ ప్రభుత్వం శాసనసభలో కీలక బిల్లులను ప్రవేశపెట్టింది. బీసీలకు విద్య, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ ఒక బిల్లు, ఎస్సీ వర్గీకరణ, దేవాదాయ చట్ట సవరణపై బిల్లులను ప్రవేశపెట్టారు. బీసీ రిజర్వేషన్ బిల్లును మంత్రి పొన్నం ప్రభాకర్, ఎస్సీ వర్గీకరణ బిల్లును మంత్రి దామోదర రాజనర్సింహ, దేవాదాయ చట్ట సవరణ బిల్లును మంత్రి కొండా సురేఖ సభలో ప్రవేశపెట్టారు. అలాగే తెలుగు యూనివర్సిటీకి సురవరం ప్రతాపరెడ్డి పేరు పెట్టే బిల్లును కూడా ప్రభుత్వం ప్రవేశపెట్టింది. కాగా, ఈ బిల్లులకు సభలో ఆమోదం లభించింది.

### రోశయ్య, ఆర్యవైశ్య సమాజం పట్ల ప్రభుత్వానికి

# గౌరవం, నమ్మకం ఉంది

## అందుకే తెలుగు యూనివర్సిటీకి పొట్టి శ్రీరాములు పేరును తొలగించాం

- పాలనాపరమైన సమస్యలు ఉత్పన్నం కాకుండా పేరు మార్చినట్లు వెల్లడి
- తెలంగాణ ఏర్పడిన తర్వాత చాలా యూనివర్సిటీల పేర్లు మార్చుకున్నట్లు వెల్లడి
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



హైదరాబాద్,మార్చి17,(నిజం చెపుతాం) తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరును తొలగించి సురవరం ప్రతాప్ రెడ్డి పేరును పెట్టడానికి గల కారణాన్ని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు. తెలుగు రాష్ట్రాల్లో ఒకే పేరుపై విశ్వవిద్యాలయాలు, సంస్థలు ఉంటే పరిపాలనాపరమైన సమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశం ఉందని ఆయన అన్నారు. అందుకే మన రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలు, సంస్థలకు తెలంగాణకు సంబంధించిన పేర్లు పెడుతున్నట్లు చెప్పారు.శాసనసభలో ఎస్సీ వర్గీకరణ, బీసీ రిజర్వేషన్, తెలుగు విశ్వవిద్యాలయం పేరు మార్పు తదితర బిల్లులు ప్రవేశపెట్టిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత చాలా విశ్వవిద్యాలయాలకు పేర్లు మార్చుకున్నామని గుర్తు చేశారు.పరిపాలనా సౌలభ్యం కోసమే ప్రొఫెసర్ జయశంకర్, కొండా లక్ష్మణ్ బాపూజీ, పీవీ నరసింహారావు, కాళోజీ నారాయణరావు పేర్లు పెట్టుకున్నట్టు తెలిపారు. అలాగే పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయానికి సురవరం ప్రతాప్ రెడ్డి పేరును పెడుతున్నట్లు చెప్పారు. సురవరం ప్రతాప్ రెడ్డి తెలంగాణ సమాజానికి ఎంతో సేవ చేశారని కొనియాడారు. నిజాంకు వ్యతిరేకంగా పోరాడారని, గోల్కొండ పత్రికను నడిపారని గుర్తు చేసుకున్నారు.పొట్టి శ్రీరాములు పేరును మార్చడం ఎవరికీ వ్యతిరేకం కాదని, కేవలం పరిపాలనా సౌలభ్యం కోసమేనని తెలిపారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి రోశయ్య, ఆర్యవైశ్య సమాజం పట్ల ప్రభుత్వానికి అపారమైన గౌరవం, నమ్మకం, విశ్వాసం ఉందని తెలిపారు. కులం, మతం పేరుతో రాజకీయ ప్రయోజనాల కోసం చూడవద్దని కోరారు. చర్లపల్లి రైల్వే టెర్మినల్‌కు పొట్టి శ్రీరాములు పేరు పెట్టాలని కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌కి లేఖ రాస్తామన్నారు. దేశం కోసం ఆయన చేసిన త్యాగాలను గుర్తు చేసుకుందామన్నారు. కేంద్ర ప్రభుత్వం నుండి కిషన్ రెడ్డి, బండి సంజయ్ అనుమతులు తీసుకుని రావాలని విజ్ఞప్తి చేశారు.

## దొంగలు పడ్డ ఆరు నెలలకు కుక్కలు

# మొరిగినట్లుంది ప్రభుత్వం తీరు..

### - బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్

- ఎక్స్' వేదికగా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ ధ్వజం
- కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పొలాలను ఎండబెట్టి ఇసుక వ్యాపారం చేస్తుందన్న కేటీఆర్
- నీళ్లన్నీ తరలించుకు పోయిన తర్వాత ప్రభుత్వం తీరిగ్గా టెలీమెట్రీల గురించి మాట్లాడుతుందని ఎద్దేవా



**హైదరాబాద్,మార్చి17,(నిజం చెపుతాం) బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ మరోసారి సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై సోషల్ మీడియా వేదికగా తీవ్ర విమర్శలు గుప్పించారు. ఇసుక మాఫియాపై వస్తున్న వార్తల పట్ల ఆయన ఎక్స్ (ట్విట్టర్) వేదికగా స్పందించారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని కాంగ్రెస్ సర్కార్‌పై ధ్వజమెత్తారు.**

కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పొలాలను ఎండబెట్టి ఇసుక వ్యాపారం చేస్తుందని దుయ్యబట్టారు. అన్నం పెట్టే అన్నదాతకు సున్నంపెట్టి... అధికారం ఇచ్చిన తెలంగాణ ప్రజలను నిలువునా మోసగించిందని కేటీఆర్ మండిపడ్డారు. దొంగలు పడ్డ ఆరు నెలలకు కుక్కలు మొరిగినట్లు... నీళ్లన్నీ తరలించుకు పోయిన తర్వాత అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వం తీరిగ్గా టెలీమెట్రీల గురించి మాట్లాడుతుందని ఎద్దేవా చేశారు. కృష్ణా, గోదావరి నదుల నుంచి వేల టీఎంసీల నీళ్లు సముద్రం పాలవుతున్నా ఒడిసిపట్టే ఆలోచన ఈ ప్రభుత్వానికి లేదని ఫైర్ అయ్యారు. నాలుగున్నర దశాబ్దాల కాంగ్రెస్ పాలన పాపం ఫలితమే తెలంగాణకు కృష్ణా, గోదావరి నదీజలాల్లో నీటి వాటా తేలకపోవడానికి కారణమని సంచలన ఆరోపణ చేశారు. పదేళ్ల పాలనలో కేసీఆర్... కాళేశ్వరం, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాలను వడివడిగా పూర్తి చేసి వందల టీఎంసీలు ఒడిసిపట్టేందుకు రిజర్వాయర్లు నిర్మించారని కొనియాడారు. కుంగిన కాళేశ్వరం పిల్లర్లను చూపి మరమ్మతులు చేపట్టకుండా నీళ్లను కిందకు వదిలి ఇసుకను దోచుకుంటున్నారని మండిపడ్డారు.

## నేను క్రికెట్ నిపుణుడిని కాదు..


- ఆటపై అవగాహన ఉన్న వారు మాత్రమే దానిని విశ్లేషించగలరని అంటూనే..
- ఇటీవల జరిగిన మ్యాచ్ ఫలితమే ఏ జట్టు మెరుగైనదో తేల్చిందని వ్యాఖ్య
- పాక్ మ్యాచ్ ఫలితమే ఏ జట్టు మెరుగైనదో తేల్చింది
- అమెరికా పాడ్‌కాస్టర్ లెక్స్ ఫ్రిడ్‌మ్యాన్ కార్యక్రమంలో పాల్గొన్న ప్రధాని మోదీ



న్యూఢిల్లీ,మార్చి17,(నిజం చెపుతాం) పాకిస్థాన్ కంటే భారత క్రికెట్ జట్టు మెరుగైనదన్నట్లు భారత ప్రధాని నరేంద్ర మోదీ పరోక్షంగా వెల్లడించారు. అమెరికా పాడ్‌కాస్టర్ లెక్స్ ఫ్రిడ్‌మ్యాన్ కార్యక్రమంలో పాల్గొన్న ప్రధాని మోదీ క్రీడా సంబంధిత ప్రశ్నలకు తనదైన శైలిలో సమాధానమిచ్చారు. క్రికెట్‌లో భారత్, పాకిస్థాన్ జట్లు చిరకాల ప్రత్యర్థులు అన్న విషయం తెలిసిందే. ఈ రెండు జట్లలో ఏది ఉత్తమమైంది అన్న ప్రశ్నకు ప్రధాని మోదీ సమాధానమిస్తూ .. తాను క్రికెట్ నిపుణుడిని కాదని, ఆటలో మెళకువలు తనకు తెలియదని అన్నారు. కేవలం ఆటపై అవగాహన ఉన్న వారు మాత్రమే దానిని విశ్లేషించగలరని అభిప్రాయపడ్డారు. కొన్నిరోజుల క్రితం జరిగిన భారత్ %-% పాక్ మ్యాచ్ ఫలితమే ఏ జట్టు మెరుగైనదో తేల్చిందని మోదీ అభిప్రాయపడ్డారు. ఛాంపియన్ ట్రోఫీని భారత్ జట్టు గెలుచుకున్న విషయాన్ని ఉద్దేశించి ప్రధాని మోదీ ఈ విధంగా వ్యాఖ్యలు చేశారు.

## మరికొన్ని గంటల్లో భూమ్మీదకు సునీత, విల్మోర్

- ఐఎస్ఎస్‌లోకి ప్రవేశించిన నలుగురు వ్యోమగాములు
- నేటి రాత్రి 10.45 గంటలకు క్రూ డ్రాగన్ హ్యాచ్ మూసివేత ప్రక్రియ ప్రారంభం
- రేపు సాయంత్రం 4.45 గంటలకు భూమికి పయనం
- 5.57 గంటలకు ఫ్లోరిడా తీరంలోని సముద్ర జలాల్లో ల్యాండింగ్



మార్చి17,(నిజం చెపుతాం) ఎనిమిది రోజుల పర్యటన కోసం అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి వెళ్లి 9 నెలలుగా చిక్కుకుపోయిన సునీతా విలియమ్స్, బచ్ విల్మోర్ మరికొన్ని గంటల్లో భూమిని చేరనున్నారు. అమెరికా కాలమానం ప్రకారం మంగళవారం సాయంత్రం 5.57 గంటలకు వారు భూమ్మీద ల్యాండ్ అవుతారని అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ నాసా ప్రకటించింది.సునీత, విల్మోర్‌ను తీసుకొచ్చేందుకు రెండ్రోజుల క్రితం ప్రయోగించిన స్పేస్ఎక్స్ వ్యోమనౌక క్రూ డ్రాగన్ నిన్న (ఆదివారం) విజయవంతంగా అంతరిక్ష కేంద్రంతో అనుసంధానమైంది. 'క్రూ-10 మిషన్'లోని నలుగురు వ్యోమగాములు ఒక్కొక్కరిగా ఐఎస్ఎస్‌లోకి ప్రవేశించారు దీంతో సునీత రాకకు మార్గం సుగమమైంది.

## విద్యార్థి ఆత్మహత్యాయత్నాన్ని

# ప్రభుత్వం తొక్కిపెట్టింది..

- ఆ అవసరమే తమకు లేదన్న మంత్రి సీతక్క
- వ్యక్తిగత కారణాలవల్లే ఆత్మహత్యాయత్నం చేశాడని వివరణ
- అసెంబ్లీలో మంత్రి సీతక్క వర్సెస్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి



హైదరాబాద్,మార్చి17,(నిజం చెపుతాం బీసీ సంక్షేమ వసతి గృహాలలో వసతులు సరిగా లేక విద్యార్థులు అవస్థలు పడుతున్నారని బీఆర్ఎస్ దుబ్బాక ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి విమర్శించారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఇటీవల తన నియోజకవర్గంలోని బీసీ హాస్టల్ లో ఓ విద్యార్థి ఆత్మహత్యాయత్నం చేశాడని తెలిపారు. ఆ విద్యార్థి రెండు రోజులుగా కోమాలో ఉన్నాడని వివరించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఈ విషయాన్ని బయటకు రానీయకుండా తొక్కిపెట్టిందని ప్రభాకర్ రెడ్డి మండిపడ్డారు. అయితే, ఈ ఆరోపణలను మంత్రి సీతక్క ఖండించారు. ఏ విషయాన్నీ తొక్కిపెట్టాల్సిన అవసరం తమ ప్రభుత్వానికి లేదన్నారు. సదరు విద్యార్థి వ్యక్తిగత కారణాల వల్ల ఆత్మహత్యాయత్నం చేశాడని, మెరుగైన వైద్యం అందించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించామని వివరించారు.నీలోఫర్ లో చేర్పించి విద్యార్థికి చికిత్స అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ విషయంలో రాజకీయం చేయొద్దంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు మంత్రి సీతక్క హితవు పలికారు

## తెలంగాణ సిఫార్సు లేఖలకు శ్రీవారి దర్శనం కేటాయింపు

- ఇకపై తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలకు కూడా శ్రీవారి దర్శనం
- మార్చి 24 నుంచి తెలంగాణ సిఫార్సు లేఖలకు శ్రీవారి దర్శనం కేటాయింపు
- సోమ, మంగళవారాల్లో తెలంగాణ సిఫార్సు లేఖపై వీఐపీ బ్రేక్ దర్శనం
- బుధ, గురువారాల్లో రూ. 300 ప్రత్యేక ప్రవేశ దర్శనానికి అవకాశం



మార్చి17,(నిజం చెపుతాం) తెలంగాణ ప్రజాప్రతినిధులకు టీటీడీ శుభవార్త చెప్పింది. ఇకపై తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలకు కూడా శ్రీవారి దర్శనం కల్పించాలని టీటీడీ నిర్ణయించింది. మార్చి 24వ తేదీ నుంచి తెలంగాణ సిఫార్సు లేఖలకు శ్రీవారి దర్శనం కేటాయింపు ఉంటాయని టీటీడీ వెల్లడించింది. కాగా, గత ప్రభుత్వ హయాంలో తెలంగాణ ప్రజాప్రతినిధులను అప్పటి టీటీడీ పాలకులు, అధికారులు పట్టించుకోలేదన్న ఆరోపణలు ఉన్నాయి. తాజాగా సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలు, టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు ప్రత్యేక చొరవతో తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలు స్వీకరించే విధానం అమలు కానుంది.

# కూటమిపై ప్రజల్లో వ్యతిరేకత మొదలైంది

**- మాజీ మంత్రి పేర్ని నాని**



మచిలీపట్నం,మార్చి 17,నిజం న్యూస్ కృష్ణా జిల్లా బ్యూరో రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత మొదలైందని మాజీ మంత్రి పేర్ని నాని పేర్కొన్నారు.సోమవారం గుడూరు మండలానికి చెందిన పలువురు వైసిపి నాయకులు మాజీ మంత్రి పేర్ని నానీ ని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వైసిపి నాయకులు తాము ఎదుర్కొంటున్న సమస్యల గురించి పేర్ని నానీకి వివరించారు.కార్యకర్తలకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు.దానికి స్పందించిన పేర్ని నాని,పార్టీ పరంగా ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఏ సమస్య వచ్చినా,కష్టమొచ్చినా నావంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం పై 9నెలలు గడిచే లోపే ప్రజల్లో వ్యతిరేకత మొదలయ్యిందని,కొంతకాలం ఓపిక పడితే వైసిపి ప్రజా ఉద్యమాన్ని ప్రారంభిస్తుంది అని భరోసా ఇచ్చారు.గ్రామస్థాయిలో నాయకులు,కార్యకర్తలు ప్రజల్లోకి వెళ్లాలని, వారిసమస్యలపై పోరాటం చేయాలని సూచించారు.పేర్ని నాని నీ కలిసినవారిలో జిల్లా వైసిపి ప్రధాన కార్యదర్శి గౌరిపర్తి రవికుమార్, గుడూరు మండలం అధ్యక్షుడు సమ్మెట జయవర్ధన్ (నాయుడు),పి.వెంకన్న బాబు,తదితరులు ఉన్నారు.

# ఏపీలో ఐదేళ్ల తరువాత తొలిసారి తగ్గనున్న విద్యుత్ ఛార్జీలు



నిజం చెపుతాం పత్రిక స్పెషల్ బ్యూరో (అమరావతి): ఆంధ్రప్రదేశ్ లో వైకాపా సర్కార్ ఐదేళ్ల పాలనలో 9 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి వినియోగదారుల నడ్డి విరిస్తే, అధికారం చేపట్టిన 9 నెలల్లోనే కూటమి ప్రభుత్వం ఆ భారం నుంచి ప్రజలకు ఊరట కల్పించింది. పలు డిస్కంల పరిధిలో రూ.వెయ్యి కోట్ల వరకు ట్రూడౌన్‌ను ఏపీ ట్రాన్స్ కో ప్రకటించింది. ఐదేళ్ల తర్వాత ట్రూడౌన్ పేరు ప్రజలకు వినపడింది. గత ప్రభుత్వం ట్రూఅప్, ఎఫ్‌పీపీసీఏ పేర్లనే పరిచయం చేసింది. విద్యుత్ కేటాయింపుల ఆధారంగా ట్రూడౌన్ మొత్తాన్ని ఈపీడీసీఎల్ రూ.383.84 కోట్లు, ఎస్పీడీసీఎల్ రూ.428.56 కోట్లు, సీపీడీసీఎల్ రూ.247.35 కోట్ల చొప్పున సర్దుబాటు చేయాలని కమిషన్ నిర్ణయించింది. ఆ మొత్తాన్ని వినియోగదారుల బిల్లులో సర్దుబాటు చేస్తారా అనే దానిపై కమిషన్ నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. నాలుగో నియంత్రిత వ్యవధిలో పెట్టుబడి వ్యయం కింద వివిధ అభివృద్ధి పనులకు ఏపీఈఆర్సీ అనుమతించిన ఖర్చు, వాస్తవ ఖర్చు మధ్య వ్యత్యాసాన్ని ట్రూడౌన్ కింద సర్దుబాటు చేసేందుకు ట్రాన్స్‌కో ప్రతిపాదించింది. కొవిడ్ కారణంగా 2020 మార్చి నుంచి రెండేళ్ల పాటు లాక్‌డౌన్, కూలీలు సరిగా దొరక్క అభివృద్ధి పనులు చేయలేదు. దీంతో ఇచ్చిన నిధులు మిగిలాయి. ఖాతాల సర్దుబాటు కింద ఆ మొత్తాన్ని డిస్కంలకు బదిలీ చేసేందుకు కమిషన్ అనుమతి కోరుతూ ట్రాన్స్‌కో పిటిషన్ దాఖలు చేసింది.

# ఉపాధి హామీ సిబ్బంది బదిలీలకు గ్రీన్ సిగ్నల్




**- జిల్లాల్లో బదిలీలు డ్వామా పీడీలకు అప్పగింత...**

నిజం చెపుతాం పత్రిక స్పెషల్ బ్యూరో (అమరావతి):ఉపాధి సిబ్బంది బదిలీలకు ఎట్టకేలకు మోక్షం లభించింది. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి కమిషనర్ కృష్ణతేజ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో ఉపాధి హామీ పథకం డైరెక్టర్ బదిలీలకు మార్గదర్శకాలు విడుదల చేశారు. జిల్లాల్లో బదిలీలు చేపట్టేందుకు డ్వామా పీడీలకు అనుమతి మంజూరు చేశారు. ఈ నెల 15 నుంచి బదిలీల ప్రక్రియ ప్రారంభించి 20లోపు పూర్తిచేసి, కొత్త ప్రదేశాల్లో 22 నాటికి విధుల్లో చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న ఉపాధి హామీ పథకంలోని ఎఫ్.టి.ఈ, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు ఈ నిర్ణయంపై హర్షం వ్యక్తం చేస్తున్నారు. జిల్లాల్లో పనిచేసే సిబ్బందికి ఆయా జిల్లాల్లో అంతర్గత బదిలీలకు అవకాశం కల్పించారు. డ్వామా కార్యాలయాల్లో పనిచేసే సిబ్బంది ఒకే సీటులో మూడేళ్లు సర్వీసు పూర్తి చేసి ఉంటే వారిని వేరే సీట్లకు బదిలీ చేయాలని పేర్కొన్నారు. సెప్టెంబరు 30 నాటికి రిటైర్ కాబోయే సిబ్బందిని మాత్రం బదిలీల నుంచి మినహాయించారు.

# దోమల నివారణపై ఒకేసారి ఫాగింగ్ చేయాలి...

**- దిశ కమిటీ సభ్యుడు నందమూరి వినోద్..**

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు)మార్చి 17: –కాకినాడ నగరంలో అపారిశుద్ధ్యం తాండవిస్తోందని అందువల్ల దోమలు విపరీతంగా పెరిగిపోయాయని కాకినాడ దిశ జిల్లా కమిటీ సభ్యుడు నందమూరి వీర వెంకట వినోద్ సోమవారం కాకినాడలోని గ్రీవెన్స్ కార్యక్రమంలో డిఆర్ఓ జే వెంకటరావుకు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వినోద్ మాట్లాడుతూ దోమల నివారణ చర్యలు చేపట్టాలని కోరుతూ సుమారు నెలరోజుల క్రితం నగరపాలక సంస్థ కమిషనర్ భావనకు వినతి పత్రాన్ని అందించినట్లు చెప్పారు. తిరిగి ఆ సమస్యపై జిల్లా కలెక్టర్ గ్రీవెన్స్ కార్యక్రమంలో ఫిర్యాదు అందించానన్నారు. దోమలు పెరగడం వల్ల దోమకాటుకు గురై కాకినాడ ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నారని వినోద్ తెలిపారు. దోమల నివారణకు నగరంలోని అన్ని డివిజన్లో ఒకేసారి వారం రోజులపాటు ఫ్యాగింగ్ నిర్వహిస్తే చాలావరకు దోమలను అరికట్టవచ్చన్నారు. ఇల్లుతో పాటు బయట ఎక్కడా దోమల వల్ల ఉండలేని పరిస్థితి కాకినాడ నగరంలో నెలకొందని వినోద్ ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే లెట్రిన్ గొట్టాలకు నెట్ల కట్టడం, మురికి కాలువలో ఆయిల్ బాల్స్ వేయడం, చెరువుల్లో గంబుషియా చేప పిల్లలను పెంచడం, ఫినాయిల్, బ్లీచింగ్ వంటివి చల్లి పారిశుధ్యం మెరుగ్గా నిర్వహిస్తే దోమలు బాధ తగ్గుతుందని డిఆర్ఓ వెంకట్రావుకు వినోద్ చెప్పారు. ఈ కార్యక్రమంలో వినోద్ వెంట గుండ్రోజు ఉదయ బానోజీరావు,



పబ్బినీడి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# లక్షతెల్లజిల్లేడుపువ్వులతో.. ఉచ్ఛిష్టగణపతికిచతుర్థినీరాజనం

**- స్వయంభూకాకినాడ భోగిగణపతిపీఠంలో '232'వ సంకష్టహారచతుర్థి ఉత్సవం**

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో (రామరాజు ) మార్చి 17 :–కాకినాడ స్వయంభూభోగిగణపతి పీఠంలో 232వ సంకష్టహారచతుర్థి సందర్భంగా ఉచ్ఛిష్టగణపతికి లక్ష తెల్ల జిల్లేడు పువ్వులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. 60మంది చైత్రమాస చతుర్థి ఉపవాసకులతో సుప్రభాతవేళ పీఠం మాఢ వీధుల్లో మంగళ వాయిద్యాల నడుమ నగర సంకీర్తన జరిగింది. తెల్లజిల్లేడు పుష్పాల పాలవెల్లితో సహస్ర నామ పారాయణ లక్ష వత్తులతో దీపారాధన పంచామృతాలతో అభిషేకం చంద్రునికి అర్ఘ్యం సమర్పించి ఉపవాసకులకు పసుపు కుంకుమ గాజులు రవిక తాంబూలాలతో అల్పాహారం అందించారు. పీఠం ఉపాసకులు దూసర్లపూడి రమణరాజు మాట్లాడుతూ తెల్లజిల్లేడు పుష్పాలతో క్రిష్ణపక్ష చతుర్థి వేళ గణేశునికి అర్చన చేయడం వలన కడిగినముత్యం వలె ప్రారబ్ధ కర్మలు పరిహార మవుతాయన్నారు. కాలజ్ఞాన స్వరూపంగా భోగియజ్ఞంలో నిలిపిన శతాధిక వత్సరాల రావి మాను దుంగ నుండి స్వయంభువుగా అగ్నిహోత్రంలో వెలిసిన విఘ్నేశ్వరస్వరూపాన్ని పరిరక్షించేందుకు పంచ లోహాల తాపడంతో కాంస్యకవచ యజ్ఞం జరిగిన సందర్భంగా గత ఏడాది నుండి ఉపవాసకులతో ప్రత్యేకంగా జరుగుతున్న సామూహిక చతుర్థిమాసోత్సవాలు విశ్వావసు నామ సంవత్సర మాఘ చతుర్థి వరకు జరుగుతాయన్నారు. ఉచ్ఛిష్ట గణపతి ఉత్సవ ఊరేగింపు.. తెల్లజిల్లేడు పుష్పాలతో చతుర్థిపూజలు.. చంద్రునికి అర్ఘ్యం సమర్పిస్తున్న ఉపవాసకులు..



# కలెక్టర్ గ్రీవెన్స్ కార్యక్రమంకు 404 అర్జీలు...

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు )మార్చి 17:– ప్రతివారం పీజీఆర్ఎస్ కార్యక్రమంలో ప్రజల నుంచి అందుతున్న వినతులకు అధిక ప్రాధాన్యతనిచ్చి లబ్ధిదారుల సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ఎస్) సోమవారం కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాలులో జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ షాన్ మోహన్, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, జిల్లా రెవెన్యూ అధికారి జె వెంకటరావు, హౌ సింగ్ పీడీ ఎన్వీవీ సత్యనారాయణబీ కేఎస్ఈజెడ్ ఎస్డీసీ కెవీ రామలక్ష్మిబీ సీపీవో పీ త్రినాథ్, బీసీ కార్పొరేషన్ ఈడీ ఎ శ్రీనివాసరావులతో కలిసి హాజరై కాకినాడ జిల్లా నలుమూలలా నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు, అర్జీలను స్వీకరించారు. ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై సత్వరం సమగ్రమైన, సంతృప్తికరమైన పరిష్కారాలు అందించాలని అధికారులను ఆదేశించారు. రెవిన్యూ, పింఛన్ల, బియ్యం కార్డు మంజూరు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, టిడ్కో గృహాలు, ఇళ్ల స్థలాలు, భూమి వివరాలు ఆన్ లైన్లో నమోదు, ఆక్రమణలు తొలిగింపు, డ్రైన్, కాలువల్లో పూడిక తొలగింపు, పారిశుద్ధ్యం, సదరం సర్టిఫికేట్ మంజూరు వంటి అంశాలకు చెందిన మొత్తం 404 అర్జీలు అందాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అందిన వినతులు ఎప్పటికప్పుడు పురస్కారింబడాలన్నారు. ఈ వినతులకు అధిక ప్రాధాన్యతనిచ్చి పరిష్కరానికి అధికారులు తగిన చర్యలు చేపట్టాలన్నారు. వివిధ శాఖల్లో నమోదైన అర్జీలపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి అర్జీదారుని సమస్యకు తగిన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. అర్జీల పరిష్కార పురోగతిని ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రజా భాగస్వామ్యంతో ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించడంతో పాటు ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులపై ప్రజలకు అవగాహన కల్పించే ఉద్దేశంతో వ్యవసాయ శాఖ, రైతు సాధికార సంస్థ ఆధ్వర్యంలో కాకినాడ కలెక్టరేట్లో



ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక వద్ద ప్రత్యేక స్టాల్ ఏర్పాటు చేశారు. ప్రకృతి వ్యవసాయం కింద సాగు చేసిన వివిధ రకాల కూరగాయలు, ఆకుకూరలు, మిల్లెట్స్, పండ్లు ఈ స్టాల్ లో ఉంచారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు కలెక్టరేట్ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ప్రశాంతంగా పదో తరగతి పరీక్షలు..

**- పరీక్ష కేంద్రాలను ఆకాస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ షణ్మోహన్..**


కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) మార్చి 17:–జిల్లాలో అన్ని పరీక్ష కేంద్రాల్లోనూ పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ షణ్మోహన్ కాకినాడ పట్టణంలోని పదోతరగతి పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కాకినాడ సాలిపేట వద్ద ఉన్న పైడా సత్యరాజు మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాల, గాంధీనగర్ లోని మహాత్మా గాంధీ మున్సిపల్ హై స్కూల్ లో జరుగుతున్న పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్ షణ్మోహన్ పరిశీలించారు. పరీక్షా కేంద్రాల చీఫ్ సపర్డెంట్లతో మాట్లాడి విద్యార్థుల హాజరు వివరాలు ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా నేటి నుంచి ప్రారంభమైన పదో తరగతి పరీక్షలకు 28,963 మంది విద్యార్థులకోసం 142 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. తొలిరోజు తెలుగు పేపర్ పరీక్ష అన్ని పరీక్షా కేంద్రాల్లోనూ ప్రశాంతంగా జరుగుతుందని ఆయన తెలిపారు. విద్యార్థులు అందరు నిర్దేశించిన సమయం కంటే ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలన్నారు. నిబంధనల ప్రకారం విద్యార్థులు తమ వెంట మొబైల్ ఫోన్లు, ఎటువంటి పేపర్లు తీసుకువెళ్లడానికి వీలు లేదన్నారు. ఎండ వేడి ఎక్కువగా ఉన్న నేపథ్యంలో విద్యార్థులు ఎక్కువగా మంచినీరు తీసుకోవాలన్నారు. తగు ఆహార జాగ్రత్తలు పాటిస్తూ మంచిగా



అన్ని పరీక్షలు రాయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ కోరారు.

# పెదపూడి మండలం పన్నుల మేల్కొల్పు విషయంలో శ్రద్ధ వహించిన ఈ ఓ పి ఆర్డి రెడ్డి







నిజం చెపుతాం పత్రిక స్పెషల్ బ్యూరో (కాకినాడ): కాకినాడ జిల్లాలో చేరిన పెదపూడి మండలం లో ఈ క్రింది గ్రామపంచాయతీలు 2024–25 సంవత్సరానికి గాను ఇంటి పన్నులు మొత్తం వసూలు విషయంలో ఈ ఓ పి ఆర్ డి రెడ్డి అజరామరం అని, ఇంటి పన్నుల విషయంలో స్థానిక సర్పంచ్ లు, అధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మండలానికి సమబంధించిన గ్రామ పంచాయతీకు సమబంధించిన వివరాలు పిఆరడి రెడ్డి తెలిపారు. గ్రామ సచివాలయం కార్యదర్శులు నూటికి నూరు శాతం వసూలు చేసి ప్రభుత్వ ఖజానాకు జమ చేసి యున్నారని ఆయన వివరించారు. సుంకర వీరాస్వామి పంచాయతీ కార్యదర్శి కుమారప్రియం –రు 137856/– రూపాయలు భోగరాజు ప్రసన్నంజనేయులు కరకుదురు పంచాయతీ –8,24,086/–, రూపాయలు, కె. విజయ శేఖర్ రెడ్డి రాజుపాలెం జీప్ రు. 2,87,286/–, రూపాయలు, తరుణ్ అత్యుతా పుర త్రయం %ట్రా ం =ం%.586112/– రూపాయలు, మన్యం శ్రీనివాసరావు పెద్దాడ జీపీరు.పెద్దాడ , 800495 రూపాయలు ముందుగా ఇంటిపన్నుల్లు వసూలు చేసినందుకు ఈ ఆయుదుగురును కాకినాడ డివిజనల్ పంచాయతీ అధికారి శ్రీమతి అన్నా మణి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమానికి పెదపూడి పంచాయతిల విస్తరణాధికారి రెడ్డి ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీడీఓ లతో పెదపూడి సచివాలయం సిబ్బంది తో ఆయా గ్రామ సర్పంచ్ లు పాల్గొన్నారు. మండల పంచాయతీల పరిధిలో కూడా ఈ వారం లో మిగిలిన ఇంటి పన్ను వసూలు చేసి జమ చెయ్యాలని మండల ఈ ఓ పి ఆర్ ఆర్ డి ఎం ఎస్ ఎన్ రెడ్డి మిగిలిన కార్యదర్సులను ఆదేశించారు. గొల్లల మామిడాడ గ్రామ పంచాయతీ లో కార్యదర్శి కనక నాగేంద్ర కుమార్ ను రెడ్డి ఆధ్వర్యం లో%ఎ% పై అయిదు గురు కార్యదర్సులకు అభినందన సభ ఏర్పాటుచేయగా సచివాలయాల సిబ్బంది దుస్సాలవాలతో సత్కరించారు.

# ఆక్రమణలు పెరగటానికి అధికారులే కారకులు

**- బిజెపి మీడియా కన్వీనర్ ఘంటా**



మచిలీపట్నం,మార్చి 17,నిజం న్యూస్ కృష్ణా జిల్లా బ్యూరో కృష్ణా జిల్లా ప్రధాన కేంద్రం మచిలీపట్నంలో రహదారులపై ఆక్రమణలు పెరగటానికి అధికారులే కారకులనీ భారతీయ జనతా పార్టీ జిల్లా మీడియా కన్వీనర్ ఘంటా సతీష్ కుమార్ నాయుడు ఒక ప్రకటనలో ఆరోపించారు. ఉమ్మడి కృష్ణా జిల్లా రెండుగా విడిపోయిన తరువాత,మచిలీపట్నం ప్రధాన కేంద్రంగా మారిందని,ఇప్పుడు పట్టణాభివృద్ధి కోసం పనులు చేపట్టడం హర్ష నీయమని అన్నారు.అందులో భాగంగా రహదారుల వెంబడి ఉన్న బడ్డీ కోట్లను,ఆక్రమణలను మున్సిపల్ అధికారులు తొలగించే పనులు శరవేగంగా చేపట్టడం జరిగిందని చెప్పారు.కానీ పట్టణంలో ట్రాఫిక్ ఇబ్బందులు కలిగే విధంగా ఆక్రమణలు విపరీతంగా పెరగటానికి కారకులు ఎవరని నిలదీశారు.ఎవరి ఇష్టం వచ్చినట్లు వాళ్ళు అడ్డ గొలుగా డ్రైనేజీలు ఆక్రమించి బడ్డీ కోట్లను ఏర్పాటు చేసుకున్నారనీ,వీటిని ప్రారంభంలోనే ఎందుకు నియత్రించలేక పోయారని ప్రశ్నించారు.దానికి తోడు బడ్డీ కోట్లకు కరెంటు కనెక్షన్ ను విద్యుత్ శాఖ ఇవ్వటం సరికాదని విమర్శించారు.బడ్డీ కోట్లకు అసలు కరెంటు కనెక్షన్ లు ఇవ్వకుండా మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టకుండా వుండటం తప్పిదమేనని అన్నారు.విద్యుత్ కనెక్షన్లు ఇష్టానుసారం ఇస్తున్నారు కనుకనే పట్టణంలో ఎక్కడ చూసినా ఆక్రమణలె కనిపిస్తున్నాయని అసంతృప్తి వ్యక్తం చేశారు.అందుకు అధికారులే కారణమని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇప్పటికైనా అధికారులు కళ్ళు తెరచి రోడ్ల వెంబడి ఏర్పాటు చేసే ఆక్రమణలకు ఏ విధంగా కరెంటు కనెక్షన్లు ఇవ్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.మున్సిపల్ అధికారులు ప్రారంభంలోనే అరికడితే ఆక్రమణలు పెరగటానికి అవకాశం ఉండదని అన్నారు.

# జిల్లాలో ప్రశాంతంగా పదో తరగతి పరీక్షలు..

**- పరీక్ష కేంద్రాలను ఆకాస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ షణ్మోహన్..**

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) మార్చి 17:-జిల్లాలో అన్ని పరీక్ష కేంద్రాల్లోనూ పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ షణ్మోహన్ కాకినాడ పట్టణంలోని పదోతరగతి పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కాకినాడ సాలిపేట వద్ద ఉన్న పైడా సత్యరాజు మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాల, గాంధీనగర్ లోని మహాత్మా గాంధీ మున్సిపల్ హై స్కూల్ లో జరుగుతున్న పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్ షణ్మోహన్ పరిశీలించారు. పరీక్షా కేంద్రాల చీఫ్ సూపర్డెంట్లతో మాట్లాడి విద్యార్థుల హాజరు వివరాలు ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా నేటి నుంచి ప్రారంభమైన పదో తరగతి పరీక్షలకు 28,963 మంది విద్యార్థులకోసం 142 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. తొలిరోజు తెలుగు పేపర్ పరీక్ష అన్ని పరీక్షా కేంద్రాల్లోనూ ప్రశాంతంగా జరుగుతుందని ఆయన తెలిపారు. విద్యార్థులు అందరు నిర్దేశించిన సమయం కంటే ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలన్నారు. నిబంధనల ప్రకారం విద్యార్థులు తమ వెంట మొబైల్ ఫోన్లు, ఎటువంటి పేపర్లు తీసుకువెళ్లడానికి వీలు లేదన్నారు. ఎండ వేడి ఎక్కువగా ఉన్న నేపథ్యంలో విద్యార్థులు ఎక్కువగా మంచినీరు తీసుకోవాలన్నారు. తగు ఆహార జాగ్రత్తలు పాటిస్తూ మంచిగా అన్ని పరీక్షలు రాయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ కోరారు.



# శ్రీ అభయ ఆంజనేయ స్వామివారి నూతన విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి పాల్గొన్నఅనపర్తి మాజీ ఎమ్మెల్యే దంపతులు.

నిజం చెపుతా%శీ% న్యూస్ బిక్కవోలు ప్రతినిధి మర్చి 17బిక్కవోలు మండలం ఊలపల్లి గ్రామంలో శెట్టిబలిజపేట, పెద్దగూడెం నందు శ్రీ అభయ ఆంజనేయ స్వామివారి 32 అడుగుల ఎత్తుగల నూతన విగ్రహ ప్రతిష్ట మహోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు.ఈ మహోత్సవం లో అనపర్తి నియోజకవర్గ వైయస్ఆర్సీపీ సమన్వయకర్త, మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి శ్రీమతి ఆదిలక్ష్మి దంపతులు పాల్గొన్ని స్వామివారిని దర్శించుకుని స్వామి వారి తీర్థ ప్రసాదాల స్వీకరించారు ఈ కార్యక్రమంలో వైయస్ఆర్సీపీ మండల కన్వనర్ పోతుల ప్రసాద్ రెడ్డి (బుజ్జి), శెట్టిబలిజ సభ్యులు, ఆంజనేయ స్వామి మాల ధరించిన భక్తులు,అనుసూరి రాంబాబు, నరాల పెద్ద భద్రం , రాయుడు నరసింహమూర్తి , కురుపూడి రాఘవేంద్ర , నరాల వెంకటరమణ, అనుసూరి శ్రీను, కేత సూరిబాబు , టేకుమూడి రమేష్, కిట్టా సురేష్ , రాయుడు సత్తిబాబు , నరాల రాంబాబు , తొండాపు కాశీ విశ్వనాథరెడ్డి, మల్లంపూడి రాంబాబు ,ఇప్పర్ల సర్వా రాయుడు ,చౌదరి,కర్రి నర్సిరెడ్డి,గొరిపోటి రమణ,బోకం శ్రీను ,గీసాల శ్రీను ,అనుసూరి సాయి ,మానూరి శంకర్ ,రాళ్లపల్లి నూకరాజు, కడియాల శ్రీనివాస్ , కడియాల వీర వెంకట్రావు ,మామిడాల సూరిబాబు , దుంగల శ్రీను తదితరులు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.





# ఇల్లపల్లి హైస్కూల్లో ఎన్ఐడిటిసిపి కార్యక్రమం




నిజం చెపుతాం న్యూస్ బిక్కవోలు ప్రతినిధి మార్చి 17 తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం ఇల్లపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ నందు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారుల ఆదేశాల మేరకు ఎన్ఐడిసిపి కార్యక్రమంలో భాగంగా వైద్య అధికారి డాక్టర్ ఎం దుర్గాదేవి ఆధ్వర్యంలో మూడవ తరగతి నుండి ఆరో తరగతి విద్యార్థినీ విద్యార్థులకు ఐదు నుండి 12 సంవత్సరాలు గల పిల్లలకు అయోడిన్ లోపల నిర్ధారణ పరీక్షలు మరియు యూరిన్ టెస్ట్ లు 90 మందికి నిర్వహించుట జరిగింది ఈ పరీక్షలకోసం శాంపిల్స్ తీసి జిల్లాకు పంపించడం జరిగిందని ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది,సూపర్వైజర్స్,రంగాపురం ఇల్లపల్లి ఆరోగ్య కార్యకర్తలు, ఏం ఎల్ హెచ్ పి ఎస్, ఆశావర్కర్లు,ల్యాబ్ టెక్నీషియన్స్ పాల్గొన్నారు ఈ కార్యక్రమం విజయవంతంగా జరుగుటకు సహకరించిన పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలు యం శారద జ్యోతి మరియు పాఠశాల స్టాప్ ఇంచార్జ్ ఉపాధ్యాయులు తమలంపూడి ఈశ్వర్ రెడ్డి లకు డాక్టర్ దుర్గాదేవి కృతజ్ఞతలు .తెలియజేశారు

# ప్రశాంతంగా 10 వ తరగతి పరీక్షలు ప్రారంభం



మచిలీపట్నం,మార్చి 17,నిజం న్యూస్ కృష్ణా జిల్లా బ్యూరో.కృష్ణా జిల్లా లో పదవతరగతి పరీక్షలు సోమవారం ప్రారంభ మయ్యాయి.మొదటి రోజు తెలుగు పరీక్షకు రెగ్యులర్ విద్యార్థులు 21,072 మందికి గాను 20822 విద్యార్థులు హాజరయ్యారు,250 మంది విద్యార్థులు గైర్ హాజరయ్యారు.ప్రైవేటు విద్యార్థులలో 90 మంది విద్యార్థులు కు గాను 54 మంది హాజరు కాగా,36 మంది గైర్హాజరు అయ్యారు. మాత్తం మీద రెగ్యులర్ విద్యార్థులు 98.81 శాతం మంది,ప్రైవేటు విద్యార్థులు 60 శాతం మంది పరీక్షకు హాజరు అయ్యారు.జిల్లా విద్యా శాఖాధికారి పి.వి.జె .రామారావు జిల్లా కేంద్రం మచిలీపట్నంలో పలు పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు.అలాగే ఫ్లయింగ్ స్క్వాడ్ జిల్లాలో 36 కేంద్రాలను తనిఖీ చేశారు.కాగా పదవతరగతి పరీక్షలు ప్రారంభం కావటంతో పరీక్షా కేంద్రాలు వద్ద సందడి నెలకొంది.విద్యార్థులతో,తల్లితండ్రులతో పరీక్షా కేంద్రాలు వద్ద హడావుడి కనిపించింది.ఎండలు తీవ్రంగా వుండటంతో ఉదయం పరీక్షా కేంద్రాలు వద్ద పిల్లలు,తల్లి తండ్రులు అవస్థలు పడ్డారు.చాలా కేంద్రాలు వద్ద నుంచోవటానికి సరైన వసతి ,నీడ లేకపోవటంతో వీరు ఇబ్బందులు పడ్డారు.

# నెల్లూరు జిల్లాలో పేట్రేగుతున్న సైబర్ నేరగాళ్లు



నిజం చెపుతాం పత్రిక స్పెషల్ బ్యూరో(నెల్లూరు జిల్లా): నెల్లూరు జిల్లాలో సైబర్ నేరగాళ్లు పేట్రేగిపోతున్నారు. నెల రోజుల్లో దాదాపు రూ.5 కోట్లు దోచేసినట్లు సమాచారం. డాక్టర్లు, ఆడిటర్లు, రిటైర్డ్ టీచర్లే లక్ష్యంగా నేరగాళ్లు రెచ్చిపోతున్నారు. డిజిటల్ అరెస్టు అంటూ భయపెడుతూ యథేచ్ఛగా అందినకాడికి దండుకుంటున్నారు. ఇటీవల సీబీఐ అధికారినంటూ ఓ వ్యక్తి వద్ద కోటికి పైగా దోచేసిన విషయం తెలసిందే. ఇలాంటి వాటి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు హెచ్చరిస్తున్నారు.

# పంటలు ఎండిపోయిన రైతులను ఆదుకోవాలి..

**-ఎకరాకు రూ. 50 వేల నష్టపరిహారం చెల్లించాలి**

**-సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ,అఖిల భారత రైతు కూలీ సంఘం డిమాండ్**




యాదగిరిగుట్ట,మర్చి17(నిజంచెపుతాం) మండలంలో వర్షాభావ పరిస్థితుల వల్ల భూగర్భ జలాలు అడుగంటి పోయి బోర్లు, బావులు వట్టిపోయి, పంటలు ఎండిపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని (ఏఐకెఎంఎస్) రాష్ట్ర అధ్యక్షులు మామిడాల బిక్షపతి, జిల్లా అధ్యక్షులు అడవయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి బెజడి కుమార్ కోరారు. సోమవారం మండలంలోని సాధువెల్లి, కాచారం గ్రామాల్లో ఎండిపోయిన పంటలను పరిశీలించరు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.వ్యవసాయాన్ని నమ్ముకొని వేలకు వేలు పెట్టుబడులు పెట్టి వరి సాగు చేసిన రైతులు సాగు నీరు అందక పోవడంతో వేలాది ఎకరాల వరి పంట ఎండిపోవడంతో గుండెలు బాదుకుంటూ మానసిక వేదనకు గురవుతున్నారని,రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాత్రం కనీస బాధ్యత లేకుండా వ్యవహరిస్తున్నదని, ఇప్పటికైనా ఎండిపోయిన వరి పొలాలను పరిశీలించే విధంగా అధికారులను గ్రామాలకు పంపించి క్షేత్రస్థాయిలో పరిశీలించి నష్ట పరిహారాన్ని అంచనా వేసి ఎకరాకు రూ. 50 వేలు చెల్లించాలని, లేనిపక్షంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి గుణపాఠం తప్పదని హెచ్చరించారు.దేశానికి అన్నం పెట్టే రైతులు నేడు వేలాది ఎకరాలలో పంటను కోల్పోతే పట్టించుకోకుండా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను మరింత కష్టాలకు,ఆర్థిక ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్.జనార్ధన్,డివిజన్ కార్యదర్శి ఇక్కిరి సహదేవ్,నాయకులు బర్మ బాబు, వగ్గు మల్లయ్య,రాములు, మల్లయ్య,చంద్రయ్య, వెంకటయ్య, రాంరెడ్డి,విజయకుమార్,సుధాకర్,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక దందాపై చర్యలు తీసుకోవాలి

**- ఆదూరి విజయ్ కృష్ణ**



ఆదోని మార్చి 17 (నిజం న్యూస్ రిపోర్టర్ శంకర్ ) పట్టణ మరియు పరిసర ప్రాంతాల్లో అక్రమంగా నిలువ ఉంచిన ఇసుక డంపింగ్ యార్డులపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని సోమవారంజిల్లా బిజెపి అధికార ప్రతినిధి ఆదూరి విజయ్ కృష్ణ ఆధ్వర్యంలో తహసీల్దార్ శివరాముడు కు వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అదోని పరిధిలో అనేక చోట్ల అక్రమ ఇసుక డంపింగ్ యార్డులు ఏర్పాటుచేసి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పిన ఉచితఇసుక విధానాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసి, ప్రజల నుంచి అధిక మొత్తంలో వసూలు చేస్తూ అక్రమ వ్యాపారం నిర్వహిస్తున్నారని అన్నారు.ఇటీవల కాలంలో అనధికారికంగా ట్రాక్టర్లు, టిప్పర్ల ద్వారా ఇసుక సరఫరా జరుగుతున్నట్లు సమాచారం.ఉందని ఇది పూర్తిగా చట్టవిరుద్ధమైన చర్యని. ఇసుక మాఫియా బాధిత ప్రజలు ప్రభుత్వ పాలసీప్రయోజనాలను పొందలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదోని పరిధిలోని అక్రమ ఇసుక డంప్ యార్డులను గుర్తించి వాటిని సీజ్ చేయాలని. అక్రమ ఇసుక వ్యాపారంలో లీనమైన వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని.ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్లు, టిప్పర్లను సీజ్ చేసి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని. ప్రజలకు ప్రభుత్వం నిర్దేశించిన విధంగా ఉచితంగా లేదా అఫిషియల్ రేట్లకే ఇసుక అందేలా చర్యలు తీసుకోవాలని కోరారుఈ ఫిర్యాదు పై తక్షణమే స్పందించి, అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఈ విషయం మీద తహసిల్దార్ స్పందిస్తూ చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు లోకేష్, రమాకాంత్, చంద్ర, వాల్మీకి సాయి ప్రసాద్, తాయన్న, రాజు, జాఫర్ తదితరులు పాల్గొన్నారు

# మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి పై సస్పెన్షన్ ఎత్తివేయాలి



తుర్కపల్లి, మార్చ్ 17(నిజం చెపుతాం) :మండల కేంద్రం లో బి ఆర్ ఎస్ పార్టీ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం బి ఆర్ ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి శాంగార్ల పరమేష్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ కక్షపూరితమైన రాజకీయాలు చేస్తుందని,ఎన్నికల ముందు ఇచ్చిన హామీ లను, వాగ్దానాలను, ఆరు గ్యారంటీలను తుంగలో తొక్కి......బిఆర్ఎస్ పార్టీ నాయకులను ప్రతిరోజు తిట్టడమే ధ్యేయంగా,పనిగ పెట్టుకున్నారు అని అన్నారు. ప్రజలకు ఇచ్చిన మాటలను నెరవేర్చకుండా దాటవేయు ప్రయత్నం చేస్తూ, వాళ్లు ఇచ్చిన హామీలను ప్రజలు మరిచే విధంగా, ప్రతిపక్ష పార్టీ నాయకులపై బురద చల్లే విధంగా మాట్లాడుతున్నారు అని అన్నారు.వాళ్లు మాట్లాడిందే వేదవాక్కు అని, ప్రజల పక్షాన ఎవరైనా మాట్లాడితే ఇచ్చిన హామీల గురించి ప్రశ్నిస్తే వారిపై తప్పుగా ప్రచారం చేస్తున్నారని ఇచ్చిన వాగ్దానాల గురించి హామీలను విస్మరించారని, ప్రజల కోసం మాట్లాడితే అలాంటి వారిపై కేసులను మోపడం సరైనది కాదని ప్రశ్నించే గొంతుకలను నొక్కడం ప్రజలు గమనిస్తున్నారని,సరైన సమయం లో సరైన గుణపాఠం చెప్తారని అన్నారు.కావాలనే కక్షపూరితంగా కాంగ్రెస్ ప్రభుత్వం మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి పై సస్పెన్షన్ వేశారని, జగదీశ్వర్ రెడ్డి ప్రజల పక్షాన నిలబడి ప్రభుత్వమిచ్చిన వాగ్దా నాల గురించి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారని....భయంతో ఏదో ఒక కుంటి సాగు చూపించు అసెంబ్లీకి రాకుండా చేశారని మండిపడ్డారు.మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి పై అసెంబ్లీలో విధించిన సస్పెన్షన్ను వెంటనే తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీ లు అమలు చేయాలనీ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో మాజీ ఎంపిటిసి గిద్ద కరుణాకర్, సోషల్ మీడియా కన్వీనర్ నల్ల శ్రీకాంత్,మేకల బాలకృష్ణ, యాదవ్,మోతి రామ్ నాయక్, బేతాళ కనకయ్య,దాసరి రాజు,వంకరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్న గౌరాయపల్లిలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం



యాదగిరిగుట్ట,మార్చి17(నిజంచెపుతాం) యాదగిరిగుట్ట మండలం చిన్న గౌరాయపల్లి గ్రామంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సహకారంతో సహకారంతో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ (ఎన్ఆర్ఇజీయస్ )నిధులు రూ.8 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం పనులను సోమవారం కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యేకు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బిక్షాటన చేసి బీజేపీ నాయకుల వినూత్న నిరసన

**- ప్రభుత్వం నిర్లక్ష్యం వీడి రోడ్లను పునర్నిర్మాణం చేయాలి**
**-బీజేపీ పట్టణ అధ్యక్షుడు కర్రె ప్రవీణ్ కుమార్**






యాదగిరిగుట్ట,మార్చి17(నిజంచెపుతాం) యాదగిరిగుట్ట మున్సిపాలిటీ పరిధిలోని పాత గుట్ట,యాదగిరి పల్లి రోడ్లు అధ్వానంగా ఉన్నాయని అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న ఎటువంటి స్పందన లేదని ప్రభుత్వ,అధికారుల వైఖరి నిరసిస్తూ యాదగిరిగుట్ట పట్టణం బీజేపీ అధ్యక్షులు కర్రె ప్రవీణ్ ఆధ్వర్యంలో బీజేపీ శ్రేణులతో కలిసి పద్మశాలి సత్రం నుండి యాదగిరి పల్లి చౌరస్తా వరకు భిక్షాటన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కర్రె ప్రవీణ్ మాట్లాడుతూ. పట్టణంలో పాత గుట్ట, యాదగిరి పల్లి రోడ్డు పూర్తిగా ధ్వంసమై వాహనదారులు, రోడ్డు మీద ఉన్నటువంటి దుకాణదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, గతంలో అనేకసార్లు ప్రభుత్వం, అధికార దృష్టికి తీసుకెళ్లిన నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నారని, ప్రజల నుండి ముక్కు పిండి మున్సిపల్ అధికారులు పన్నులు వసూలు చేస్తున్నారు కానీ, ప్రజలు పడుతున్న ఇబ్బందులు మాత్రం పట్టించుకుంటలేరని విమర్శించారు. ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య కు ప్రజల అవస్థలు కనిపించడం లేదా ఒక్కసారి కార్లు వదిలేసి బైక్ మీద పట్టణం మొత్తం తిరిగితే అప్పుడు తెలుస్తుంది,ఈ ప్రజలు పడే బాధలు అని ఎద్దేవా చేశారు. తక్షణమే పట్టణంలో రోడ్లను మరమ్మత్తు చేపట్టి పునరుద్ధరణ చేయాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో ప్రజలు ఏ ఒక్కరు కూడా మున్సిపల్ పన్నులు చెల్లించవద్దని పట్టణ ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి ఆకుల చంద్రమౌళి,భానుచందర్, దొమ్మాట ప్రభాకర్,మందోజి నరేష్,బీజేవైఎం అధ్యక్షులు బుచ్చిబాబు,బోనగిరి శ్యాంసుందర్, రంగసత్యం, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాల్య, జేత్య తండాలో అంగరంగ వైభవంగా హెూలీ సంబరాలు



డిండి గుండ్లపల్లి మార్చి 17 (నిజం చెపుతాం). డిండి మండల పరిధిలోని, కాల్య తండా, మరియు జేత్య తండా గ్రామపంచాయతీ లో హెూలీ పండుగ అంగరంగ వైభవంగా హెూలీ పండుగను బంజారాల ఆచార సంప్రదాయాలతో ఆదివారము రోజు ఘనంగా జరుపుకోవడం జరిగింది అందరూ చిన్న పెద్ద అని తేడా లేకుండా సంప్రదాయ నృత్యాలతో పాటలతో సంతోషంగా , ఈ పండుగలో గ్రామ ప్రజలు సంగీత డప్పు వాయిద్యాలతో అంగరంగ బంజారా సంప్రదాయ నృత్యాలు పాటలతో చూసేవారికి కన్నుల పండుగ గా, ఎంతో వైభవంగా హెూలీ పండుగను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, యువకులు, నాయకులు వృద్ధులు, చిన్నారులు పాల్గొనడం జరిగింది.

## కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మంజూరైన బోరు మోటారును ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

సంస్థాన్ నారాయణపురం,జనగాం,మార్చి17,(నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండలం జనగాం గ్రామంలో వేసవి కాలంలో గ్రామ ప్రజలు మంచినీటి సమస్యలు ఎదురవకుండా గ్రామ ప్రజల విన్నపం మేరకు మునుగోడు నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సొంత నిధులతో ఎస్సీ కమిటీ హాల్ వద్ద బోరు మంజూరు చేయడంతో నీళ్లు పుష్కలంగా పడడంతో బోరు మోటారు బిగించి ప్రారంభించడం జరిగింది.అనంతరం నారాయణపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కరంటోతు శ్రీను నాయక్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్దే ప్రధాన లక్ష్యమే ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ధ్యేయం అని అన్నారు.గ్రామ ప్రజలు నీటి సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి దృష్టికి చేరిన క్షణంలోనే జనగాం గ్రామానికి తన సొంత నిధులతో బోరు మంజూరు చేసినందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయడంజరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ,జిల్లా కార్యదర్శులు ఏపూరి సతీష్,కరంటోతు బిక్షపతి నాయక్,చండూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ లోడే రఘు,గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డం రవి,సీపీఐ గ్రామ కార్యదర్శి కప్పల నర్సింహ, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ కైసర్,మాజీ సర్పంచ్ గడ్డం శంకరయ్య,మాజీ ఎంపీటీసీ సభ్యులు బెల్లంకొండ శంకరయ్య,మంచాల జంగయ్య,మునుగోడు నియోజకవర్గం ఐఎన్టియుసి అధ్యక్షులు ఎస్కె బడేసాబ్,కాంగ్రెస్ పార్టీ మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డం యాదయ్య,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం మల్లయ్య,గడ్డం వెంకయ్య,ఎర్ర లక్ష్మయ్య,బైకానీ యాదయ్య,మంచాల దశరథ తొల్పునూరి యాదగిరి,బోల్లెపల్లి బిక్షపతి,గడ్డం వీరయ్య,గొందిగళ్ళ యాదయ్య,మాజీ వార్డు సభ్యులు మంచాల ఏసు,బక్కతట్ల వెంకటేశం,వంగూరి శ్రీశైలం,బిఆర్ఎస్ నాయకులు బెల్లంకొండ



నరసింహ,లోడే బాలయ్య,యువజన కాంగ్రెస్ నాయకులు బైకాని కృష్ణ, గ్రామపంచాయతీ కారోబార్ లోడే యాదయ్య సిబ్బంది చుక్క పరశురామ్,చుక్క గాలయ్య,యాదయ్య,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం నూతన కమిటీ ప్రమాణోత్సవం

**- దేవస్థాన అధ్యక్షులుగా బొబ్బిళ్ల మురళి**

చౌటుప్పల్,మార్చి 17(నిజం చెపుతాం):యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయ నూతన కమిటీ ప్రమాణస్వీకారోత్సవం జరిగినది. అధ్యక్షునిగా బొబ్బిళ్ళ మురళి డైరెక్టర్లు కామిశెట్టి చంద్రశేఖర్,గుర్రం వెంకటేశం,తూర్పాటి నరసింహ,వర్కాల స్వప్న,పెద్దిటి సుధాకర్ శర్మ ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్స్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు నూతన కమిటీని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్,మాజీ జెడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనారెడ్డి, టౌన్ అధ్యక్షుడు సుర్వి నర్సింహ గౌడ్,షాది ఖానా చైర్మన్ ఎస్.కే కరీం,మోగుధాల రమేష్ గౌడ్,బొడిగె బాలకృష్ణ

## సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం

**- ఈ బడ్జెట్ సమావేశాల్లో బస్వాపురం ప్రాజెక్టు నిర్మాణానికి రూ.500 కోట్లు కేటాయించాలి..**
**- మల్లన్న సాగర్ నుంచి ఒక టీఎంసీల నీళ్లు తెచ్చి బస్వాపురం ప్రాజెక్టు ద్వారా ఈ ప్రాంత రైతాంగానికి సాగునీరు అందించి ఎండిపోతున్న పొలాలను కాపాడాలి..??**
**- సిపిఎం రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న నాయకుల డిమాండ్**




యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మార్చి 17(నిజం చెపుతాం)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ బడ్జెట్ సమావేశాల్లో బస్వాపురం ప్రాజెక్టు నిర్మాణానికి తక్షణం రూ.500 కోట్ల రూపాయలు కేటాయించాలని, ఎండిపోతున్న పొలాలకు సాగునీరు అందించడానికి మల్లన్న సాగర్ ద్వారా ఒక టీఎంసీ నీళ్లు బస్వాపురం ప్రాజెక్టు తేవాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, బి.ఎస్.పి రాష్ట్ర నాయకులు బట్టు రామచంద్రయ్య,రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజు గౌడ్,బిఆర్ఎస్ మండల అధ్యక్షులు జనగాం పాండు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక టి.ఎన్.జి.ఓ భవన్, భువనగిరిలో బస్వాపురం ప్రాజెక్టు నిర్మాణానికి ఈ బడ్జెట్ సమావేశాల్లో రూ. 500 కోట్లు కేటాయించాలని కోరుతూ..సిపిఎం భువనగిరి మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం జరగగా ఈ సమావేశంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ...యాదాద్రి భువనగిరి జిల్లాలో 10 మండలాలు 1.88 లక్షల ఎకరాల భూమికి సాగునీరు అందించే అత్యంత కీలకమైన బస్వాపురం ప్రాజెక్టుకు ప్రభుత్వము నిధులు కేటాయించి వెంటనే పూర్తి చేయాలని అన్నారు. 500 కోట్ల రూపాయల కేటాయిస్తే బస్వాపురం ప్రాజెక్టులో ముంపుకు గురవుతున్న తిమ్మాపురం, లప్పనాయక్ తండ, చౌకులతండ గ్రామ ప్రజలకు ఇండ్లకు, భూములకు పరిహారంతో పాటు నూతన గ్రామాల నిర్మాణం కూడా పూర్తి అవుతుందని అన్నారు. ఇప్పటికైనా జిల్లా ఇన్చార్జి మంత్రి, బస్వాపురం ప్రాజెక్టు పరిధిలోని శాసనసభ్యులు కూడా నిధులు తెచ్చే విధంగా ప్రయత్నం చేయాలని సూచించారు.ఎండల తీవ్రత వల్ల బస్వాపురం ప్రాజెక్టులో ఉన్న నీళ్లు కూడా తగ్గాయని వెంటనే మల్లన్న సాగర్ ద్వారా ఒక టీఎంసీ నీళ్లు తీసుకువచ్చి బస్వాపురం ప్రాజెక్టు ద్వారా అన్ని చెరువులు నింపి సాగునీరు అందించి పంట పొలాలను కాపాడాలని వారు కోరారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ తక్షణము 500 కోట్ల రూపాయలు విడుదల చేయాలని, నిర్వాసితులను ఆదుకోవాలని,ఒక టీఎంసీ నీళ్లు తీసుకురావాలని తీర్మానం ప్రవేశపెట్టగా ఇంకా ఈ సమావేశంలో మదర్ డైరీ డైరెక్టర్ కస్తూరి పాండు,మాజీ




సర్పంచ్ లు కొండ స్వామి,ఎదునూరు మల్లేశం,మాజీ ఉప సర్పంచ్ ఎడ్ల దర్శన్ రెడ్డి, సిపిఎం పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ,ప్రజా సంఘాల నాయకులు కొండ అశోక్, గంధమల్ల మాతయ్య, మోటె ఎల్లయ్య,వడ్డెబోయిన వెంకటేష్,రాంపల్లి వెంకటేష్,శీలం స్వామి,నకిరేకంటి బాలయ్య,ఏ.ఐలయ్య, ఎడ్ల నారాయణరెడ్డి,వి. రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## బాల్యమిత్రుడు కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



సంస్థాన్ నారాయణపురం,జనగాం,మార్చి17,(నిజం చెపుతాం):నారాయణపురం మండలంలోని జనగాం గ్రామానికి చెందిన ఏర్పుల సత్యనారాయణ ఇటీవల మృతి చెందాడు.విషయం తెలుసుకున్న వావిళ్ళపల్లి మాజీ సర్పంచ్ జక్కర్తి పాపయ్య బాల్యమిత్రుడు ఏర్పుల సత్యనారాయణ కుటుంబాన్ని సోమవారం పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.అదేవిధంగా 50 కేజీల బియ్యం,20 కేజీల నూనె నిత్యవసర సరుకులు అందజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎదటి తిరుమలేష్,మాజీ ఎంపీటీసీలు గడ్డం పెంటయ్య,దొటి జంగయ్య,సత్తయ్య యాదయ్య,అందోజు దశరతాచారి,మంచాల ఐలయ్య,గడ్డ%శీ% అంజయ్య,గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎస్.ఐ కి పిర్యాదు చేసిన ఆలేరు జర్నలిస్టులు

ఆలేరు మార్చి 17 (నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు జర్నలిస్ట్ లపై ఆదివారం రోజు రాత్రి సోషల్ మీడియా లో అనుచిత వ్యాఖ్యలు చేసిన పర్శ నరేష్,భాస్వరాజు అనిల్ తదితరుల పై చర్యలు తీసుకోవాలని ఆలేరు ప్రెస్ క్లబ్ తరపున ఎస్ఐ రజినీకర్ ను కలిసి ఫిర్యాదు చేసిన జర్నలిస్ట్ లు, ఇష్టం వచ్చినట్టు సోషల్ మీడియా లో కానీ బహిరంగంగా గాని వర్కింగ్ జర్నలిస్ట్ లను అవమాన పరుస్తూ కించపరిచే వ్యాఖ్యల పై సహించేది లేదన్నారు.జర్నలిస్ట్ సంఘాలు ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు మొరిగాడి మహేష్,జూకంటి అనిల్,ఎర్ర జాన్సన్,ఎండి.షానుర్ బాబా,సామల సిద్ధులు,ఆరే భాను ప్రసాద్,తోట మల్లయ్య,మల్లెకల రవి,కూళ్ల సిద్దులు,వంగరి శివకుమార్,సీసా సాయికుమార్,బైరి విశ్వనాథం గౌడ్,సిరిగిరి స్వామి,పోతుగంటి సంపత్ కుమార్,మల్లిగారి శ్రీను,శ్రీధర్,గుండు మహేందర్,గుండు మధు,చింతకింది వెంకటేశ్వర్లు,ఎలగల శ్రీను,కొంతం సిద్ధార్థ తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# మాజీ ఎమ్మెల్యే బిక్షమయ్య గౌడ్ ను మర్యాదపూర్వకంగా బి.ఆర్.ఎస్ నాయకులు



ఆలేరు మార్చి 17 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మాజీ ఎమ్మెల్యే,బి.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్ ను సోమవారం మాజీ ఆర్టీఏ మెంబర్ పంతం కృష్ణ మరియు మాజీ వార్డు మెంబర్ జింకల రామకృష్ణ యాదవ్ లు హైదరాబాద్ లోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా వారిని కలవడం జరిగింది.

# ఫీల్డ్ అసిస్టెంట్ల మండల అధ్యక్షుడిగా చాంద్ పాషా



తుర్కపల్లి, మార్చ్ 17(నిజం చెపుతాం) :తుర్కపల్లి మండలం ఫీల్డ్ అసిస్టెంట్ అసోసియేషన్ మండల అధ్యక్షుడిగా చాంద్ పాషాను మూడోసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో జిల్లా కోశాధికారి ఉపేందర్ సమక్షంలో మండల కమిటీని ఎన్నిక నిర్వహించారు.మండల అధ్యక్షుడిగా చాంద్ పాషా, ఉపాధ్యక్షుడిగా మహేష్,ప్రధాన కార్యదర్శిగా ఇంద్రయ్య,కోశాధికారిగా మాధవి,సహాయ కార్యదర్శులుగా కల్యాణి,స్వాతి,లనుఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ మల్లేష్,పెంటయ్య,కర్ణాకర్,ఉపేందర్,కవిత,జయలక్ష్మి , లలిత,భవాని,రవి తదితరులు పాల్గొన్నారు.

# మహబూబ్నగర్ జిల్లా కాంగ్రెస్ సమీక్ష కార్యక్రమం




నకిరేకల్ మార్చి17 ( నిజం చెపుతాం ) తెలంగాణ రాష్ట్ర మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీత రావు ఆదేశాల మేరకు సోమవారం మహబూబ్నగర్ జిల్లా మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు వసంత అధ్యక్షతన జరిగిన మహిళా కాంగ్రెస్ జిల్లా సమీక్ష కార్యక్రమానికి హాజరైన ప్రసంగించి జిల్లా రిపోర్టు సేకరించిన తెలంగాణ రాష్ట్ర మహిళ కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు నకిరేకల్ మున్సిపల్ కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుబ్బ రూప అశోక్ తదితరులు పాల్గొన్నారు

# ఎండిపోతున్న వరి పంటలు గోసపడుతున్న రైతులు



తొర్రూరు మార్చ్ 17(నిజం చెప్పుతాం) మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ మండలంలోని మడిపల్లి గ్రామంలో ఆకేరు వాగుల నీళ్లు లేక రైతుల వరి పొలాలు ఎండిపోవడంతో ఆవేదన చెందుతున్న రైతులు ఈ సందర్భంగా రైతులు గడిల సాయిలు,చిర్ర బోయిన రామ్మూర్తి,చిర్రబోయిన కృష్ణమూర్తి,బర్ల యాకన్న లు మాట్లాడుతూ గత ఐదు, ఆరు సంవత్సరాల నుండి ఆకేరు వాగులో నీరు ఉండడంతో వాగు పక్కన ఉన్న మేము ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా తమకు ఉన్న ఐదు ఎకరాలతో పాటు మరో మూడు ఎకరాలు కౌలుకు తీసుకొని వరి పంట సాగు చేసాం ఈ క్రమంలో గత కొన్ని రోజులుగా ఎండలు ఎక్కువ అవడంతో బోరు బావులలో నీటి ఊటలు తగ్గిపోవడంతో వేసిన వరి పంటలు ఎండిపోతున్నాయి, ఎండిపైన వరి పంటను మూగజీవాలకు రెండు,మూడు రోజులు మేత దొరుకుతుందని గొర్రెలను, మేకలను మేపడం జరుగుతుందని రైతులు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పాలకులు, ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి ఎస్సారెస్పీ జలాలు ఆకేరు వాగులో వచ్చే విధంగా కృషి చేయాలని కోరారు.

# అంగన్వాడిల సమస్యను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా

**- రిటైర్మెంట్ అయిన అంగన్వాడి టీచర్లకు రెండు లక్షలు, హెల్పర్స్ ఒక లక్ష రూపాయల చొప్పున వెంటనే చెల్లించాలి..?**





యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మార్చి 17(నిజం చెపుతాం)రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విధంగా రిటైర్మెంట్ అయినా టీచర్లకు రెండు లక్షలు ఆయాలకు ఒక లక్ష రూపాయల చొప్పున వెంటనే చెల్లించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు కార్యదర్శులు దాసరి పాండు కల్లూరు మల్లేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. సోమవారం రోజున సిఐటియు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు అంగన్వాడిల సమస్యను పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 17, 18వ తేదీలలో వంట వార్పు మహా ధర్నాలో భాగంగా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అంగన్వాడి ఐసిడిఎస్ వ్యవస్థలో 50 సంవత్సరాల నుండి చిన్న పిల్లలకు విద్యా బుద్ధులు నేర్పుతూ గర్భిణీలకు పౌష్టికాహారం అందిస్తూ మాతా శిశు మరణాలను తగ్గించి దేశం ఆర్థిక అభివృద్ధిలో ముఖ్యమైన పాత్ర పోషిస్తున్న అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్ సమస్యలు పరిష్కరించేది పోయి అంగన్వాడి వ్యవస్థని నిర్వీర్యం చేయడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నం చేస్తున్నాయని పీఎం శ్రీ పథకం ఎన్.ఈ.పి నూతన జాతీయ విద్యా విధానం అమలు చేసి టీచర్లను హెల్పర్స్ ను ఇంటికి పంపియ్యడానికి ప్రయత్నాలు చేస్తున్నాయని దీనివల్ల ఐసిడిఎస్ ను నిర్వీర్యం చేసే చర్యలే దీని వల్ల అంగన్వాడీ కేంద్రంలో టీచర్ హెల్పర్ అందించే సేవను ప్రజలకు దూరం అవుతాయని ఇవేవీ కాకుండా కేవలం ప్రజలకు ఇస్తే సరిపోతుందని ప్రభుత్వం చెప్పకనే చెబుతున్నది. వీటితో పాటు వచ్చే విద్యా సంవత్సరం నుండి రాష్ట్రంలో నూతన జాతీయ విద్యా విధానం చట్టం అమలు చేయాలని చూస్తున్నదని అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బూరుగు స్వప్న సిలువేరు రమా కుమారి మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయాలని చూస్తున్నది ఇవన్నీ అమలు జరిగితే రాష్ట్రంలో క్రమంగా ఐసిడిఎస్ బలహీనపడి శాశ్వతంగా మూతపడే ప్రమాదం ఉన్నది. పేద ప్రజలతోపాటు అంగన్వాడీ టీచర్లు హెల్పర్స్ కు నష్టం కలిగించే ఈ నిర్ణయాలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని ప్రతి నెల ఒకటో తేదీన వేతనాలు చెల్లించాలని మొబైల్ అంగన్వాడి సెంటర్ రద్దు చేసి ఐసిడిఎస్ సేవలు పాత పద్ధతిలోనే కొనసాగించాలని ఐసిడిఎస్ కు బడ్జెట్ పెంచి బలపితం చేయాలని పక్క భవనాలు మౌలిక వసను కల్పించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సిద్ధమ్మ, సునీత,వసంత,ఉమా పద్మ ప్రమీల,షాహిదా రుక్మిణి,కళ్యాణి, మంజుల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయాలు మరియు గ్రామీణ విద్యార్థుల సేవకై కాసుల రవికుమార్ దంపతులకు ప్రతిష్టాత్మకమైన సౌత్ ఇండియా సిఎస్ఆర్ సమ్మిట్

**- బెస్ట్ చైల్డ్ వెల్ఫేర్ ఇనిషియేటివ్ అవార్డు**






నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి మార్చి 17(నిజం చెపుతాం న్యూస్ )దక్షిణ భారతదేశంలోనే మొదటిసారిగా నిర్వహించిన సిఎస్ఆర్ సమ్మిట్ కాన్ఫరెన్స్ లో గ్రామీణ ప్రాంత విద్యార్థులకు అందిస్తున్న సేవలకు మరియు గ్రంథాలయాల అభివృద్ధికై చేస్తున్న కృషికిగాను వరంగల్ జిల్లా నర్సంపేటకు చెందిన కాసుల రవికుమార్, శోభారాణి దంపతులకు ప్రతిష్టాత్మకమైన 'బెస్ట్ చైల్డ్ ఇనిషియేటివ్' అవార్డును అందించారు. ఈ అవార్డును మాజీ కేంద్ర మంత్రి సముద్రాల వేణుగోపాలా చారి గారి చేతులమీదుగా స్వీకరించారు. చదువును ఒక ఉద్యమంగా ముందుకు తీసుకెళ్తూ గ్రామీణ ప్రాంతాల్లో వెలుగు రేఖలు విరబూయిస్తున్న ఈ దంపతులను పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఐపీఎస్ రామచంద్రు, సినీనటి మరియు చేనేత అంబాసిడర్ పూనమ్ కౌర్, డాక్టర్ అర్చన మంత్రి, హక్కుల కార్యకర్త వైజయంతి వసంత మొగ్లి, ప్రధాన నిర్వహకుడు వినీల్ రెడ్డి, ఎన్నో ప్రఖ్యాత కంపెనీల అధినేతలు, 500కు పైగా సామాజిక కార్యకర్తలు, సామాజిక బాధ్యత ప్రాధాన్యతను తెలియజేస్తూ వక్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాసుల రవికుమార్ శోభారాణి దంపతులు మాట్లాడుతూ విద్యతోనే సమాజంలో వికాసము మరియు అభివృద్ధి ఉంటాయని, నాణ్యమైన విద్య వ్యాప్తికై భవిష్యత్తులో మరింతగా కష్టపడి పనిచేయడానికి ఈ గుర్తింపు ప్రోత్సాహాన్ని ఇస్తుందని, ఈ చదువుల యజ్ఞంలో సహకరిస్తున్న ప్రతిఒక్కరికీ వారు ధన్యవాదాలు తెలిపారు.

# తాము చేసిన పనులకు బిల్లులు చెల్లించండి...

**- 50 కోట్ల రూపాయలు కాంట్రాక్టర్లకు బకాయిలు పట్టణ మున్సిపాలిటీ.**
**- అట్టి బిల్లులు తక్షణం చెల్లించాలని మున్సిపాలిటీ ముందు కాంట్రాక్టర్ల ధర్నా.**
**- బిల్లులు చెల్లించేంతవరకు కొత్త పనులు చేపట్టరాదని మున్సిపల్ కాంట్రాక్టర్ల నిర్ణ యం.**
**- 10 లక్షల రూపాయ ల లోపల ఉన్న కాంట్రాక్టర్ల బిల్లులను తక్షణం విడుదల చేయాలని డిమాండ్.**
**- లేనిచో మార్చి 31 వరకు అట్టి బిల్లులు చెల్లుబాటు కావాలని కాంట్రాక్టర్ల ఆవేదన.**
**- మున్సిపాలిటీ పనులు చేసి అప్పుల పాలయ్యామని, అప్పులు తీర్చిన రూపాయలకు వడ్డీ కట్టలేని పరిస్థితిలో ఉన్నామని వెంటనే తమను ఆదుకోవాలని విజ్ఞప్తి. - బోయినపల్లి లక్ష్మణరావు, మున్సిపాలిటీ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ బాధ్యుడు.**




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చు 17,( నిజం న్యూస్).మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలో మున్సిపాలిటీ పనులు చేసిన కాంట్రాక్టర్లకు గత రెండు సంవత్సరములుగా ఒక్క రూపాయి బిల్లు కూడా చెల్లింపులు జరగలేదని అట్టి చెల్లింపులు ప్రభుత్వం స్పందించి వెంటనే చెల్లించాలని, మహబూబాబాద్ మున్సిపాలిటీ ఎదురుగా మహబూబాబాద్ మున్సిపాలిటీ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అసోసియేషన్ బాధ్యతలు బోయినపల్లి లక్ష్మణరావు మాట్లాడుతూ, గత రెండు సంవత్సరాలుగా మహబూబాబాద్ మున్సిపాలిలో పనిచేసిన చిన్న కాంట్రాక్టర్లకు ప్రభుత్వం బిల్లులు చెల్లించకపోవడంతో కాంట్రాక్టర్ల జీవితం దుర్లభంగా మారిందని తెలియజేశారు. గత రెండు సంవత్సరాలుగా మహబూబ బా బాద్ మున్సిపాలిటీ లో నిర్వహించిన సిడిఎఫ్ జనరల్ ఫండ్ ప్లాన్ గ్రాండ్ నాన్ ప్లాన్ గ్రాండ్ లి టీ ఎఫ్ ఐ డి సి , ఎల్ఆర్ఎస్ పట్టణ ప్రగతి 15 ఫైనాన్స్ ఎస్ డి ఎఫ్ గ్రాండ్ ల ద్వారా మంజూరు అయిన సుమారు 50 కోట్ల రూపాయల బిల్లులు ప్రభుత్వం చెల్లించవలసి ఉన్నది అని ఇట్టి బిల్లులు తక్షణం చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం ఇటు బిల్లులు మంజూరు చేసే వరకు మహబూబాబాద్ మున్సిపాలిలో రాబోయే రోజుల్లో చేపట్టవలసిన అభివృద్ధి పనులను నిరవధికంగా నిలుపుదల చేస్తున్నట్టుగా ప్రకటించారు. కాంట్రాక్టర్లు అందరూ సమైక్యంగా పోరాటం చేసి తమరికి న్యాయబద్ధంగా రావాల్సిన బిల్లులని వచ్చేవరకు సుదీర్ఘ పోరాటం చేస్తామని తెలియజేశారు. గత మార్చిలో చెల్లించవలసిన పూర్తి చెక్కులు బౌన్స్ గా గా తిరిగి కొత్త చెక్కులు చెల్లించినారని ఇప్పుడు ఇచ్చిన చెక్కులు కూడా మార్చి 31 వరకే చెల్లుబాటు అవుతాయని తర్వాత మళ్లీ ఇట్టి చెక్కులు బౌన్స్ అవుతాయని తెలియజేశారు. కావున ప్రభుత్వం తక్షణం స్పందించి చిన్న కాంట్రాక్టర్లను ఆదుకునే విధంగా 10 లక్షల రూపాయల లోపు ఉన్న బిల్లులను త క్షిణం చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు, లేనట్లయితే అసోసియేషన్ తరపున దశల భారీ నిరసన కార్యక్రమాలు చేపడతామని రాబోయే రోజుల్లో కాంట్రాక్టర్లు అందరం ఏకమై మొత్తం అభివృద్ధి నిలిపి వేసే విధంగా పోరాటం చేస్తామని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్లు కొమ్మురాజు ఉప్పలయ్య, మార్నేని రఘు, కేదాసు సుధాకర్, ఉపేందర్, రాజేష్, ఎల్లయ్య, ఆనందు, సమ్మద్, రామకృష్ణారెడ్డి, రావుల సతీష్, రెడ్డి ,పిట్టల శ్రీకాంత్, ఆనంద్ ,అనిల్ రాందాస్, రాపోలు ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా కవి జయరాజ్ కి సన్మానం చేసిన అంజయ్య దంపతులు



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 17,( నిజం న్యూస్).ఆత్మీయ సోదరుడు ప్రముఖ, ప్రజాకవి జయరాజ్ కు సన్మానం చేసిన మహబూబాబాద్ అర్బన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఘణపురపు అంజయ్య. ఆదివారం ఘణపురపు అంజయ్య సుభాషిని దంపతుల పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేయడానికి ఇంటికి విచ్చేసినటువంటి ప్రముఖ వాగ్గేయ కారుడు, ప్రజాకవి జయరాజు కి శాలువతో సన్మానం చేసి సత్కరించిన ఘణపురపు అంజయ్య దంపతులు,ఈ సందర్భంగా జయరాజు మాట్లాడుతూ.విద్యార్థి దశ నుంచి విద్యార్థి ఉద్యమం నుంచి నాకు అత్యంత ఆప్తులు ఘణపురపు కుటుంబం వారు ఆ రోజుల్లోనే ఆదర్శ వివాహం చేసుకొని ఎంతోమందికి ప్రేరణ కల్పించిన వ్యక్తులు అంజన్న కదు పేదరికం నుంచి వచ్చి ఈరోజు ఒక ఉన్నతమైన స్థాయిలో ఉన్నారంటే వారు చేసినటువంటి కృషి ఎంతో గొప్పది.ఈరోజు అంజయ్య కుటుంబం ఇద్దరు కొడుకులు డా,, గాచేస్తూ సమాజంలో ఒక గుర్తింపు పొందిన డాక్టర్లుగా రాణిస్తున్నారు, అంటే వారు ఎన్నో త్యాగాలు చేస్తూనే ఇటువంటి స్థాయిలో ఉన్నారు. మాకు అంజన్నకు విడదీయరాని సంబంధం ఎప్పటినుంచో ఉంది కాబట్టే నిన్న వారి 40 వ సంవత్సరం పెళ్లి రోజు పురస్కరించుకొని ఈరోజు వారి ఇంటికి రావడం జరిగింది అని జయరాజ్ అన్నాడు.

# భూక్య జంపన్న ఆధ్వర్యంలో12 వ విడత కంటి పరీక్ష శిబిరం





ఏటూరునాగారం(ములుగు) మార్చి17 నిజం చెప్పుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:బి ఆర్ ఎస్ ములుగు జిల్లా నియోజకవర్గ నాయకులు భూక్య జంపన్న ఆధ్వర్యంలో ఈరోజు అనగా సోమవారం రోజున ఉచిత కంటి వైద్య శిబిరం 12వ విడత భాగంగా ములుగు జిల్లా కేంద్రంలోని భూక్య జంపన్న గ ఆఫీస్ నందు నిర్వహించడం జరిగింది.(శ్రీ సత్య కంటి ఆసుపత్రి డా,, అఖిల్ పర్యవేక్షణలో బీపీ, షుగర్ అత్యధునిక పరికరాలతో కంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది.. ఈ ఉచిత కంటి శిబిరానికి వివిధ గ్రామాల నుండి పెద్ద ఎత్తున పేద ప్రజలు హాజరు అయ్యి తమ కంటి లోపాలను దాదాపు 250 పైచిలుకు ప్రజలు పరీక్షించుకోగా,వారిలో39మందిప్రజలుకంటిసమస్యతోబాధపడుతున్నారనిడాక్టర్లునిర్ధారించారు.ఆపరేషన్ నిమిత్తం వారికి మహబూబాబాద్ జిల్లా యందు శ్రీ సత్య కంటి ఆసుపత్రికి పంపించడం జరిగింది.భూక్య జంపన్న మాట్లాడుతూ రాబోయే కాలంలో మెగా హెల్త్ క్యాంపులో మెగా హెల్త్ క్యాంపులు,, అలాగే ఉచిత కంటి వైద్య శిబిరాలు,, మరియు ఆరోగ్యపరమైన వివిధ క్యాంపులను గ్రామ గ్రామాన నిర్వహిస్తానని పేర్కొన్నారు..

# నిరుద్యోగ యువతకు రాజీవ్ యువ వికాస పథకం

జయశంకర్ భూపాలపల్లి (నిజం చెప్తుతాం) మార్చి 17: జయశంకర్ భూపాలపల్లి జిల్లా లోని వెనుకబడిన తరగతుల కులాలకు చెందిన నిరుద్యోగయువతకు స్వయం ఉపాధి అవకాశాలు తద్వారా ఆర్థిక పురోగతి పెంపొందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన రాజీవ్ యువ వికాసం పథకం ప్రకటించింది. ఈ పథకం క్రింద బి.సి. నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి పథకాలు అందించడానికి ప్రణాళికను ఆమోదించినది. అర్హత ,ఆసక్తి కలవారు ఆన్ లైన్ పోర్టల్ ద్వారా దరఖాస్తులు నమోదు చేసుకోవచ్చును. ఈ నమోదు ప్రక్రియ తేది: 17.03.2025 నుండి 05.04.2025 వరకు అందుబాటులో ఉంటుంది.మరిన్ని వివరముల కొరకు జిల్లా వెనుకబడిన తరగతుల సేవా సహకార సంస్థ అభివృద్ధి అధికారి, జయశంకర్ భూపాలపల్లి జిల్లా వారి కార్యాలయము, మెదటి అంతస్తు, రూమ్ నెం. (ఎఫ్ 5) జయశంకర్ భూపాలపల్లి నందు సంప్రదించగలరని టి. శైలజ, జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ప్రకటనలో తెలియజేశారు.

# యువతకు స్వయం ఉపాధి కోసం ఒక్కొక్కరికి 3 లక్షలు అందించనున్నా రాష్ట్ర ప్రభుత్వం



**- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు ఏటూరునాగారం.**

ఏటూరునాగారం(ములుగు) మార్చి17 నిజం చెప్తుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:మార్చి 2025 %-% నిరుద్యోగాన్ని పరిష్కరించడానికి ఒక మైలురాయి చర్యలో భాగంగా, తెలంగాణ ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకం 2025ను ఆవిష్కరించింది , దీని ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు మైనారిటీ వర్గాలకు చెందిన 5 లక్షల మంది నిరుద్యోగ యువతకు ₹ 3 లక్షల ఆర్థిక సహాయం అందిస్తోంది . స్వయం ఉపాధి అవకాశాలు మరియు ఆర్థిక సాధికారత లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది అని,యువత సాధికారత కోసం ప్రభుత్వ దార్శనికతఈ పథకం తెలంగాణ సమ్మిళిత వృద్ధికి నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. వ్యాపారాలు ప్రారంభించడానికి యువతకు వనరులను సమకూర్చడం ద్వారా, రాష్ట్రం వీటిని లక్ష్యంగాపెట్టుకుంది.నిరుద్యోగిత రేటును తగ్గించండి.స్థానిక వ్యవస్థాపకతను ప్రోత్సహించండిసామాజిక-ఆర్థిక స్థిరత్వాన్ని బలోపేతం చేయండి.చిటమట రఘు మాట్లాడుతూ, "ఈ చొరవ ఆశను పునరుద్ధరించడం మరియు అణగారిన వర్గాలను ఉద్ధరించడానికి ఆచరణాత్మక పరిష్కారాలను అందించడం గురించి" అని అన్నారు కావున ఏటూరునాగారం మండలం లోని యువతి యువకులు అందరూ దరఖాస్తులు చేసుకోవాలని దీనికి స్థానిక కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తమ తమ గ్రామాల్లో ఉన్న యువతి యువకులకుతెలియచేయాలని రఘు అన్నారు.

# నన్ను కారులో కిడ్నాప్ చేసి నాపై దాడి చేసిన ఏ ఈ రాజేందర్ ను వెంటనే అరెస్టు చేయాలి

తొర్రూరు మార్చ్ 17 (నిజం చెప్పుతాం)తేదీ 12-2-25 బుధవారం రోజున మాలోతు రాజేందర్ ఏ ఈ (ఎలక్ ట్రిక్ )తండ్రి రామోజీ భోజ్య తండా నివాసి ప్రభుత్వ ఉద్యోగి వారు ఉదయం 10 గంటలకు సమయంలో నాకు ఫోన్ చేసి రామ ఉపేందర్ గార్డెన్ వద్దకు రమ్మన్నారు ఎందుకు అనగా మీరు రండి ఒక తగాదా గురించి కాంగ్రెస్ పార్టీ గురించి మాట్లాడాలని చెప్పినారు మా ఇంటి కాడనే మాట్లాడడం లేద మీ ఇంటి కాడ మాట్లడు దామని నేను తెలియజేశాను లేదు రామ ఉపేందర్ గార్డెన్ కాడికి వస్తే మాట్లాడుతాను మీరు నేనే మాట్లాడాలి అని చెప్పినాడు నాలుగు సార్లు మిస్ కాల్ ఇచ్చినాడు 11 గంటలకు మళ్ళీ ఫోన్ చేసి రమ్మన్నాడు నేను నా బండిపై హనుమాన్ నగర్ టైర్ల కొట్టు వద్దకు రోడ్డు కాడికి పోయి నిలుచున్నాను కారులో స్పీడ్ గా వచ్చి కార్ నెంబర్ %ూా ా 7 +ూ%77 62 నెంబర్ గల కారులో వచ్చి నా చేయి పట్టి కారు ఎక్కిచ్చినాడు నన్ను కిడ్నావు చే స్తున్నావా అన్నాను డ్రైవర్ జాటోత్ శ్రీనివాస్ తండ్రి కిష్ట పెద్ద మంగ్య తండా. కారు పో నివ్వు రాజేందర్ ఏ ఈ అన్నాడు కిడ్నాప్ అని అరిచాను కొద్దీ దూరం పోనిచ్చి చెట్టు క్రింద ఆపి మ కాంగ్రెస్ లీడర్ వద్దకు మొన్న ఎవడెవడు పోయినాడు రా లంజ కోడుకా నిన్నేరా ఝాన్సీ మేడం కు ఏమి ఫిర్యాదు చేయమని చెప్పినారు నీ అంతు చూస్తాను రా కత్తి తీసి నిన్ను పొడుస్తే ఏమి చేస్తివు రా అని నానా బూతులు గలీజ్గా తిట్టినాడు బయపడి కారు డోరు గుద్ది బయటికి వచ్చి. నా బండి వద్దకు చేరుకున్నాను మళ్ళీ కార్లో స్పీడ్ గా వచ్చి నా బండి వద్దకు వచ్చి నన్ను నానా బూతులు తిడుతూ నాపై దాడికి దిగి లంబడోనికి పుట్టిన వారా అని నన్ను తిట్టినాడు నిన్ను చూస్తే కూసున్న ఆడది లేస్తదారా నువ్వేం పీకుతావ్ రా దిక్కున్నా చోట చెప్పుకో పోరా పొట్టోడా ఎ ప్పటి కైన నీ అంతు చూస్తా అని బెదిరించి మీది మీది కి వచ్చి తిరిగి వెళ్లిపోయినాడు మధ్యాన్నం తొర్రరు పోలీస్టేషన్ కు పోయి ధరకాస్తూ పెట్టి నాను ఎస్సై రాజేందర్ ఏ ఈకి ఫోన్ చేసి నారు ఫోన్ ఎత్తట్ లేడు సాయంత్రం రామ్మన్నారు ఎస్సై మళ్ళీ ఫోన్ చేయగా మీ మీద కా%శీ%ప్లేట్ వచ్చినది దగ్గర్లో లేను అన్నాడు మా కానీ స్టేబుల్ పరమేష్ ను ఎంకివరీ కి పంపిస్తాను పోండి సాయంత్రం దాడి జరిగిన వద్దకు వచ్చి కానీ స్టేబుల్ సాక్షులు లను ఎంకివరీ చేయగా దాడీ జరిగింది నిజమని చెప్పి నారు ఎస్సై వివరణ ఇచ్చి నిజమే అని చెప్పి నారు మళ్ళీ రేపు రమ్మన్నారు 4 రోజు లు తిరిగి నాను సీఐ చెప్పినాను వెంకన్న రాజేందర్ విషయం మిరే ఎంక్



వరి చేయమని చెప్పగా 18 - 2 - 25 రోజు ఎస్సై రాత్రి 7 గంటలకు దాడి జరిగిన వద్దకు చేరుకొని సాక్షుల ను అడుగగా దాడి జరిగింది నిజమని సెల్లు లో రికార్డ్ చేసుకున్నారు రేపు రమ్మని వెళ్లి పోయినారు ధరకాస్తూ మీద రషీదు ఇవ్వండి అన్నాను మీ మీదనే ఎస్సీ ఎస్టీ కేసు పెడుతా నని బెదిరెంచి రాజి పడమన్నారు నేను కాను అని తేదీ 20 - 2 - 25 రోజు ఎస్పి మహబూబాబాద్ ధరకాస్తూ. పెట్టి వివరించినాను డీఎస్పీ పంపిస్తాను అక్కడికే వెళ్ళమన్నారు డీఎస్పీ వద్దకు వెళ్ళమన్నారు పోయినాను సీఐ వద్దకు వెళ్ళమన్నారు పోయినా ను నెల రోజులైన నిందుతునీ పై ఎలాంటి చెర్యలు తీసుకోలేదు నాకు ప్రాణ భయం ఉన్నందున ప్రెస్ %ఐ% మీడియా ముందుకు వచ్చి నాను నాపై దాడి చేసిన రాజేందర్ ఏ ఈ పై చట్ట పరమైన చర్యలు తీసుకొనే టట్టు చేయగలరని మనవి చేయు చున్నానూ.

# రాష్ట్ర ప్రభుత్వ యూనివర్సిటీల పై కేంద్ర ప్రభుత్వ పెత్తనం ఎందుకు...

**- నూతన జాతీయ విద్యా విధానం (2020) పేరుతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల విద్యార్థులకు ఉన్నత విద్యను దూరం చేసే మనువాద బిజెపి కుట్రలను వ్యతిరేకించండి.**

**- బానోతు దేవేందర్, పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 17,( నిజం న్యూస్)గవర్నర్ వ్యవస్థను అడ్డుపెట్టుకొని విసి నియమకాల్లో జోక్యం చేసుకోవడం అంటే రాష్ట్రాల స్వయం ప్రతిపత్తిని కాలరాయడమేనని పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ ఆరోపించారు. నూతన విద్యా విధానం (2020) పేరుతో ఎస్సీ ,ఎస్టీ ,బీసీ, మైనార్టీ వర్గాల విద్యార్థులకు ఉన్నత విద్యను దూరం చేసే మనువాద బిజెపి కుట్రలను వ్యతిరేకిస్తూ 20నా శాతవాహన యూనివర్సిటీ, 26 పాలమూరు యూనివర్సిటీ, 27 ఉస్మానియా యూనివర్సిటీ లలో జరిగే యూనివర్సిటీల రాష్ట్ర సదస్సులను జయప్రదం చేయాలని కోరుతూ రాష్ట్ర సదస్సుల పోస్టర్లను సోమవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ మాట్లాడుతూ, గత 15లో బిజెపి పాలనలో ప్రభుత్వ యూనివర్సిటీల అభివృద్ధికి యు జి సి ఇచ్చే గ్రాంట్స్ ను 80 శాతానికి పైగా తగ్గించింది. అలాగే ఎస్సీ ,ఎస్టీ, బిసి విద్యార్థులకు ఇచ్చే యు జి సి, ఫెలోషిప్ లను స్కాలర్షిప్ లను అందించకుండా బడ్జెట్లో భారీగా కోతలు విధించింది. దేశవ్యాప్తంగా యూనివర్సిటీలలో విద్యను అభ్యసించే దళిత గిరిజన మైనార్టీ వర్గాల విద్యార్థులపై దాడులు, రెస్ట్ కెట్లు వేధింపులు, వివక్షత కొనసాగుతుందని ఆయన అన్నారు.. పేద దళిత గిరిజన వర్గాల విద్యార్థులను యూనివర్సిటీ క్యాంపస్ లోకి రాకుండా అడ్డుకుంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో పీడిఎస్యు నాయకులు నవీన్, సాగర్, విక్రమ్, సందీప్, ప్రవీణ్, శ్రీను, భరత్, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణి దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి17,( నిజ%శీ% న్యూస్ )ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టొప్పో సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో (రెవెన్యూ) అదనపు కలెక్టర్ కె.వీరబ్రహ్మచారి తో కలసి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా వివిధ సమస్యల పరిష్కారం నిమిత్తం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో సంబంధిత విభాగాల వారితో సమన్వయ పరుస్తూ దరఖాస్తుదారులకు దిశా, నిర్దేశము చేసి పరిష్కరించాలని అధికారులకు సూచించారుఈ సోమవారం మహబూబాబాద్ పట్టణానికి చెందిన జర్పుల జ్యోతి లక్ష్మి తనకు వివాహమై ఇద్దరు పిల్లలు నాపై ఆధారపడి ఉన్నారని, తను వికలాంగురాలినని, ఆసరా పెన్షన్ మాత్రమే నాకు ఆసరా అని కానీ నా ఇద్దరు పిల్లలతో ఆసరా పెన్షన్ సరిపోక ఇబ్బంది పడుతున్నానని బ్రతుకు దెరువుకు, ఆర్థిక ఇబ్బందులు గట్టెక్కేందుకు ఏదైనా ఉపాధి ఇప్పించగలరని కోరారు.మహబూబాబాద్ పట్టణంలోని 4వ వార్డు గాంధీపురానికి చెందిన గండమల్ల నర్సయ్య గుమ్మూనూరు శివారు లోని 287 సర్వే నందు ఉన్న తన 3 ఎకరాల 6 గుంటల భూమిలో 2 ఎకరాల 6 గుంటల భూమిలో మునిసిపల్ అధికారులు అక్రమంగా నర్సరీ, గుంతలు తీస్తున్నారని తనకు న్యాయం చేసి తన భూమిని ఇప్పించాలని కోరారు.మహబూబాబాద్ పట్టణంలో పలు ప్రయివేటు విద్యాసంస్థలలో బెస్ట్ ఆవేలబుల్ స్కీం ద్వారా ప్రవేశం పొందిన విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వం ద్వారా విద్యార్థుల బిల్స్ రావడం లేదని ఇంటికి పంపించారని సమస్య పరిష్కరించి న్యాయం చేయాలని కోరారుదంతాలపల్లి మండల కేంద్రానికి చెందిన సోమారపు లింగయ్య దంతాలపల్లి సూర్యపేట ప్రధాన రహదారిలో మద్యం షాపు ఉండడం వలన దగ్గరలోని నివాస ప్రాంత ప్రజలకు ఇబ్బంది కలుగుతుందని అట్టి షాపును తరలించి నివాస ప్రాంత ప్రజలకు న్యాయం చేయాలని కోరారు.ఈ విధంగా వివిధ శాఖల కు చెందిన (69 ) మొత్తం దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో



జెడ్పి సీఈఓ పురుషోత్తం, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, డిసిఓ వెంకటేశ్వర్లు, సిపిఓ సుబ్బారావు, ఎడి సర్వే ల్యాండ్ నరసింహమూర్తి,జిల్లా సివిల్ సప్లై అధికారి ప్రేమ్ కుమార్, హార్టికల్చర్ అధికారి మరియన్న, గ్రౌండ్ వాటర్ డిడి సురేష్, వెల్ఫేర్ అధికారిని ధనమ్మ, మత్స్య శాఖాధికారి వీరన్న, మైనార్టీ వెల్ఫేర్ అధికారి శ్రీనివాస్, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్ మదన్ మోహన్, వివిధ మండలాల డిప్యూటీ తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి స్కూల్ ఆఫ్ రైజింగ్ ఇండియా ద్వారా ఎంపికైన అమీనాబాద్ మోడల్ స్కూల్ను సందర్శించిన

**- భారతీయ జనతా పార్టీ జిల్లా లిప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి**

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి మార్చి 17(నిజం చెప్తుతాం న్యూస్ )ప్రధానమంత్రి స్కూల్ ఆఫ్ రైజింగ్ ఇండియా ద్వారా ఎంపికైన అమీనాబాద్ మోడల్ స్కూల్ను సందర్శించిన భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విద్యపై ప్రత్యేక దృష్టితో విద్య ద్వారా వ్యక్తి నిర్మాణం తద్వారా జాతి నిర్మాణం జరిగి సౌశీల్యవంతమైన భారత్ కోసం జాతి జీవనంలో నీతి నిజాయితీ అనుసారతలు లేని సమాజ నిర్మాణం కోసం విద్యార్థులకు ప్రాథమిక స్థాయిలోనే నాణ్యమైన విద్య అందించడానికి భవిష్యత్ తరాలు నైపుణ్య వృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ పథకంలో ఎంపికైన పాఠశాలకు ఐదు సంవత్సరాల కాలంలో ఒక కోటి రూపాయల మౌలిక వసతుల కోసం విద్యార్థుల మేధోసంపత్తి పెంపుకు కృషి పెంపొందించడం కోసం ఈ కోటి రూపాయలను ఐదు సంవత్సరాలలో ఖర్చు చేస్తుంది ప్రతి సంవత్సరానికి 20 లక్షలు, వీటిలో ప్రతి విద్యార్థిని విజ్ఞాన విహారయాత్రకు తీసుకెళ్తుంది ఏకరూప దుస్తులను పాఠ్యపుస్తకాలను ఉచితంగా అందిస్తుంది. సైన్స్ మ్యాథ్స్ లాబొరేటరీలను ఏర్పాటు చేస్తుంది విద్యార్థుల క్రమశిక్షణ కోసం ఎన్ సి సి ని ఏర్పాటు చేస్తుంది ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థులకు ఉపకార వేతనాలు అందిస్తుంది.దుదికలమైన పౌష్టికమైన భోజనం అందిస్తుంది డిజిటల్ క్లాసుల రూమ్ లు లాబొరేటరీలు ఏర్పాటు చేస్తుంది విద్యార్థులు వీటిని సద్వినియోగం చేసుకొని విద్యార్థులు భావి





భారతంలో ఉత్తమ పౌరులుగా పారిశ్రామికవేత్తలుగా వాణిజ్యవేత్తలుగా యువతను ప్రేరేపించే విధంగా నిలవాలని నర్సంపేట భారతీయ జనతా పార్టీ పిలుపునిస్తుంది మీ ప్రాంతంలో పాఠశాలను ఎంపికకు కృషిచేసిన పాఠశాల ప్రిన్సిపాల్ గారికి ఉపాధ్యాయుల బృందానికి బిజెపి కృతజ్ఞతలు తెలియజేస్తుంది ఈ పథకానికి మంజూరు చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారికి నర్సంపేట భారతీయ జనతా పార్టీ ధన్యవాదాలు తెలియజేస్తుంది డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ద్వారా అటల్ టింకరింగ్ ల్యాబ్ ల కోసం పది లక్షల రూపాయల నిధులను కూడా అనేక పాఠశాలకు మంజూరు చేసింది రాష్ట్ర ప్రభుత్వం పీఎం శ్రీ ఎంపికైన పాఠశాలకు కూడా నిర్వహణ నిధులు ప్రతి ఏటా ఇచ్చినట్టుగానే ఈ విద్యా సంవత్సరం కూడా ఇవ్వాలని నర్సంపేట భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలోమండల అధ్యక్షులు దామరుప్పుల శేఖర్, జిల్లా కౌన్సిల్ సభ్యులు దుంక దువ్వ రంజిత్, సీనియర్ నాయకులు వనపర్తి మల్లయ్య గారు, బి జే వై ఎం నాయకులు జూలూరి మనీష్ గౌడ్ జిల్లా బీజేవైఎం ప్రధాన కార్యదర్శి అప్ప దయాకర్ గారు బీజేవైఎం జిల్లా కార్యదర్శి ఎర్ర రాజు, సీనియర్ నాయకులు ముర్హరి విజయ్ గారు మండల బీజేవైఎం అధ్యక్షులు కొంకటి నవీన్ రెడ్డి, భానోత్ రాజేందర్, మండల నాయకులు కీసరి సాంబరాజు, లక్ష్మీనారాయణ గారు, కాటి హరీష్ గారు, మామిడాల రమేష్, హరికృష్ణ,గణేష్, శ్రీనాథ్, నరేష్, సంతోష్, నరేష్,భవాని శంకర్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు జరిగింది

# విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ద్వారా సులభతర విద్యా బోధన

**- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

ఏటూరునాగారం(ములుగు) మార్చి17 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:పైలెట్ ప్రాజెక్టు కిందనేటి నుండి జిల్లాలోని 05 ప్రాథమిక పాఠశాలలో ఏఐ ద్వారా విద్య బోధన ప్రారంభం.గోవిందరావు పేట మండలం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల చల్వాయి లో ఏఐ ద్వారా బోధనను ప్రారంభించిన కలెక్టర్.ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలల్లో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ కృత్రిమ మేధను వినియోగిస్తూ సులభతరంగా విద్యార్థులకు విద్యాబోధన అందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు.సోమవారం గోవిందరావు పేట మండలం చల్వాయి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో ఏర్పాటుచేసిన ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ (కృత్రిమ మేధ) తో విద్య బోధన ను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ప్రారంభించారు.ఈ సందర్భంగా విద్యార్థులు కంప్యూటర్ లో చేస్తున్న తెలుగు, ఆంగ్లానికి సంబంధించిన ప్రమాణాలను పరిశీలించారు. గణితంలో సంఖ్యా భావనలు కూడికలు, తీసివేతలు, గుణకారాలు, భాగాహారాలు, తెలుగులో విద్యార్థులు చేస్తున్న ప్రమాణాలను కలెక్టర్ పరిశీలించి తగు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానాన్నిఅందిపుచ్చుకునేందుకు ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ తో ప్రభుత్వ పాఠశాలలో విద్య బోధన చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. అందులో భాగంగా పైలెట్ ప్రాజెక్టు కింద ఈరోజు జిల్లా వ్యాప్తంగా 05 ప్రభుత్వ పాఠశాలలో ఏఐ సహకారంతో వర్చువల్ రియాల్టీ విధానములో పాఠాలు చెప్పేలాప్రారంభించుకున్నామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే 3 నుండి 5 తరగతి విద్యార్థులకు కనీస విద్య ప్రమాణాలు, అభ్యాసన సామర్థ్యాలను పెంచే లక్ష్యంగా ఏఐ ద్వారా బోధిస్తున్నట్లు తెలిపారు. దీనిపై ఆయా పాఠశాలలప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులకు శిక్షణ కూడాఇవ్వడంజరిగిందన్నారు.ఇప్పటికే ఆరు జిల్లాల్లో పైలెట్ ప్రాజెక్టుగా కార్యక్రమాన్ని ప్రారంభించగా అక్కడ మంచి ఫలితాలు ఇచ్చినందున రాష్ట్రంలోని మిగతా జిల్లాలతో పాటు ములుగు జిల్లాలో కూడా ఈరోజు నుండి అమలు చేస్తున్నట్లు తెలిపారు.పదవ తరగతి విద్యార్థులతో ఇష్ట గోష్టి.విద్యార్థులు లక్ష్యసాధన కై శ్రమించాలి.భయం వీడి.. పట్టుదలతో చదవాలి.మంచి ఫలితాలతోనే ఉన్నత అవకాశాలు.ఎస్ ఎస్ సి పరీక్షలు జీవితానికి టర్నింగ్ పాయింట్.పదవ తరగతి పరీక్షలకు వచ్చే 4 రోజులు చాలా ముఖ్య మైనవి – బాగా చదవాలి. ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలి. 10వ తరగతిలో 100 ఫలితాలు సాధించాలి.విద్యార్థుల స్టడీ అవర్స్ ను పరిశీలించిన కలెక్టర్.పదవ తరగతి విద్యార్థుల స్టడీ అవర్స్ ను పరిశీలించి విద్యార్థులను ప్రోత్సహించి, పదవ తరగతిలో 100% ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ అన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ పరీక్షలు అంటే భయం వీడి పట్టుదలతో చదవి మెరుగైన ఫలితాలు సాధించాలని తల్లిదండ్రులకు, తమ ఊరికి,ఉపాధ్యాయులకు మంచి పేరు తేవాలని అన్నారు. విద్యార్థులు కష్టపడి చదవడం వల్ల మంచి ఫలితాలు సాధించవచ్చని తద్వారా లక్ష్యం మేరకు ఉద్యోగాలు సాధించే అవకాశం ఉంటుందని అన్నారు. విద్యార్థుల స్టడీ అవర్స్ తీరును గమనించి ఉపాధ్యాయులను అభినందించారు. విద్యార్థులతో మాట్లాడుతూ భయం వీడాలని, పరీక్ష సమయంలో మానసిక ఆందోళన పడవద్దని పరీక్షలు ప్రశాంత వాతావరణం లో రాయాలని లక్ష్యంతో చదివి తల్లిదండ్రుల కలల సహకారాన్ని నిలబెట్టాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, సమస్యలను అడిగి తెలుసుకున్నారువిద్యార్థులతో కలెక్టర్ ఇష్టా గోష్టిగా మాట్లాడారు. విద్యార్థులకు పలు ప్రశ్నలు అడిగి తెలుసుకొని వారి సామర్థ్యాన్ని పరిశీలించారు. ప్రభుత్వ పరంగా వారికి అందించిన పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, ఇతర వసతులను పరిశీలించారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. పాఠశాలలో సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉడాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని సూచించారు.అనంతరం జెడ్ పి హెచ్ ఎస్, కె జి వి బి స్కూలు విద్యార్థిని విద్యార్థులకు ఉచిత కంటి అద్దాల పంపిణీ చేసి కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు కంటి లోపం లేకుండా ఉండాలంటే సమీకృత ఆహారమును తీసుకోవాలని ఎక్కువగా ఫ్రూట్స్ క్యారెట్స్ తీసుకొని ఆరోగ్యమును జాగ్రత్తగా ఉ న్నట్లయితే ప్రతి కాంపిటీషన్లో సులభంగా విజయం సాధించవచ్చునని తెలిపినారు.ఈ కార్యక్రమంలో డి ఈ ఓ పాణిని, డా. శ్రీనివాస్, డా. జయ ప్రద, ఎం ఈ ఓ దివాకర్, ఎం పి డి ఓ జవహర్ రెడ్డి, తహసిల్దార్ స్రుజన్, ఏ ఎం ఓ మల్లారెడ్డి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు హట్కర్ సమ్మయ్య, చల్వాయి ప్రాథమిక పాఠశాల అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ ముంజల విజయ, ఉన్నత పాఠశాల చైర్మన్ తెల్ల హరిత ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





## ప్రజా ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలి

**- అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు.**

ఏటూరునాగారం(ములుగు) మార్చి17 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ప్రజా ఫిర్యాదులను పెండింగ్ ఉంచకుండా త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు అధికారులకు ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి సందర్భంగా జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు 19 పిర్యాదులు సమర్పించారని, వాటిలో ధరణి కి సంబంధించిన భూ సమస్యలు, ఇందిరమ్మ ఇండ్లు, ఉద్యోగ ఉపాధి, ఆసరా పెన్షన్లు, ఇతర శాఖలకు సంబంధించిన సమస్యల పై దరఖాస్తులు సమర్పించారని తెలిపారు. ప్రజావాణి ద్వారా వచ్చిన పిర్యాదులను పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలనీ అధికారులకు ఆదేశించారు. భూసమస్యలకుసంబంధించిన పిర్యాదులను సంబంధిత అధికారులకు పంపి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## మొక్కజొన్న రైతులతో సమీక్ష నిర్వహించిన వ్యవసాయ శాఖ అధికారులు




ఏటూరునాగారం(ములుగు) మార్చి17 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:సోమవారం కలెక్టరేట్ విడియో సమావేశ మందిరం లో జిల్లా కలెక్టర్ ఆదేశానుసారము మొదటి విడత గా మొక్కజొన్న విత్తన ఉత్పత్తికి సంబంధించిన కంపెనీల యొక్క రిప్రజెంటేటివ్స్, ఆర్గనైజర్లు, రైతు ప్రతినిధులతో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేష్ కుమార్ తొ కలసి ఆర్డీఓ వెంకటేష్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఇట్టి సమావేశంలో కంపెనీలు సింజంట, బేయర్ కంపెనీ దిగుబడి వ్యత్యాసం కి మొత్తము నష్టపరిహారం ఇవ్వడానికి సూత్రపాయంగా అంగీకరించారు. అదేవిధంగా రైతు ప్రతినిధులు అదనంగా నష్టపరిహారం ఇవ్వాలని కోరినారు. ఇట్టి నివేదికని ప్రభుత్వానికి సమర్పించిన తర్వాత నాలుగైదు రోజుల్లో ఒక నిర్ణయం తీసుకొని నష్టపరిహారము నేరుగా రైతుల అకౌంట్లో జమ చేయుట కొరకు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.

## ప్రగతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో న్యాయ విద్య విద్యార్థి దత్తత

**- విద్యకు సహకారంగా రూ.10,000 అందజేసిన ప్రగతి ఫౌండేషన్ సభ్యులు.**

**- పాల్గొన్న డీసీపీ కె. మనోహర్.**



కల్వకుర్తి ప్రతినిధి సిద్దిక్ మార్చ్ 17 ( నిజం చెపుతాం):-నేటి సమాజం లో యువత కొరకు వివిధ సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్న ప్రగతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాచకొండ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (రోడ్డు భద్రత) డా. కె.మనోహర్ సమక్షంలో దుర్గ అనే న్యాయ విద్యార్థిని ప్రగతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో దత్తత తీసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా తన విద్యకు సహకారంగా రూ.10,000/- అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాచకొండ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (రోడ్డు భద్రత). డా. కె. మనోహర్, ప్రగతి ఫౌండేషన్ నేషనల్ చైర్మన్ డా.యం. డి.ఆరిఫుద్దీన్ , ఫౌండేషన్ ప్రతినిధులు శిరీష,మహేష్,దుర్గ, తదితరులు పాల్గొన్నారు.

## తప్పు మీది కాదు... ఈవీఎంలది: రోజా

వైసీపీ నేత, మాజీ మంత్రి రోజా కూటమి ప్రభుత్వంపై విమర్శనాస్త్రాలు సంధించారు. రాష్ట్రంలో వైద్య కళాశాలలకు మంగళం పాడేశారని, రైతు భరోసా కేంద్రాలను కూడా ఎత్తివేస్తున్నారని, ఇప్పుడు పాఠశాలల వంతు వచ్చిందని పేర్కొన్నారు. అయినా, విద్య ప్రభుత్వ బాధ్యత కాదు అని మీరు ముందే చెప్పారు లెండి... తప్పు మీది కాదు, తప్పంతా ఈవీఎంలదే అని ఎద్దేవా చేశారు. "ఐదు కిలోమీటర్ల పరిధిలో గ్రామంలో ఒకే పాఠశాల ఉండాలా...? గ్రామంలో ఎన్ని బ్రాందీ షాపులైనా, ఎన్ని బెల్ట్ షాపులైనా ఉండొచ్చా...? బాగుందయ్యా బాగుంది అని ఊరంతా గుసగుసలాడుకుంటున్నారని తెలుస్తోంది" అంటూ రోజా సోషల్ మీడియాలో స్పందించారు.

# ఘనంగా ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం

**- బిఐఎస్, క్యాట్కో సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమం**

**- సుస్థిర జీవనశైలికి సరళమైన జీవన విధానము**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మార్చి 17 (నిజం చెపుతాం)ఘనంగా ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం హైదరాబాద్ ఆదర్శ్ నగర్ లోని బీఎం బిర్లా సైన్స్ సెంటర్ భాస్కర ఆడిటోరియంలో బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్(బి ఐ ఎస్) తెలంగాణ రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య (క్యాట్కో) సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రంలోని వివిధ వినియోగదారుల సంఘాల ప్రతినిధులు మరియు మానక మిత్ర సభ్యులు, విద్యార్థులు, వినియోగదారులు భారీ సంఖ్యలో హాజరు కావడం జరిగినది, ఈ సమావేశంలో పీవీ. శ్రీకాంత్ డైరెక్టర్ %హెడ్ బి ఐ ఎస్, హైదరాబాద్ బ్రాంచ్ ప్రారంభ ఉపన్యాసం చేశారు బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ సంస్థ యొక్క ప్రాముఖ్యత గురించి వివరించడం జరిగింది అనంతరం వేముల గౌరీ శంకర్రావు గౌరవ అధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టం ప్రాముఖ్యతను గురించి వివరించడం జరిగింది. అనంతరం శ్రీ. రాకేష్ తన్నీరు అసిస్టెంట్ డైరెక్టర్ బి. ఐ. ఎస్ గారు ఒక చక్కని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా బి. ఐ. ఎస్ సంస్థ 1947 సంవత్సరంలో ప్రారంభమైన నాటి నుండి నేటి వరకు బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ ఏ విధంగా పనిచేస్తుంది ప్రజలకు ఎలాంటి ప్రయోజనాలను చేకూరుస్తుంది వివిధ నాణ్యత ప్రమాణాల చిన్నాలైనటువంటి ఐ.ఎస్.ఐ మార్క్ బి.ఐ.ఎస్, ఎస్ మార్క్, హాల్ మార్క్, గురించి వివరంగా వివరిస్తూ బి. ఐ. ఎస్ బి ఐ ఎస్ యాప్ ను ప్రతి ఒక్కరూ డౌన్లోడ్ చేసుకోవడం వల్ల స్వచ్ఛత ప్రమాణాల్లో తేడాలు లేకుండా చూసుకోవచ్చు అని తేడాలు కనిపిస్తే ఫిర్యాదు చేసి తగిన న్యాయం పొందే అవకాశం ఉందన్న విషయాన్ని వివరంగా వివరించడం జరిగింది, అనంతరం శ్రీ నల్లమోతు శ్రీధర్ ఎడిటర్ కంప్యూటర్ ఎరా, ప్రస్తుతం మార్కెట్లో జరుగుతున్నటువంటి ఆర్థిక నేరాలు డిజిటల్ అరెస్ట్ మోసపూరిత ప్రకటనలు వాటితో వినియోగదారులు ఏ విధంగా రక్షణ పొందాలి ఏ విధంగా జాగ్రత్తపడాలి ఏ విధంగా మన మొబైల్ ఫోన్స్ ను వినియోగించుకోవాలి ఎలాంటి యాప్ లను చూడాలి ఎలాంటి యాప్ లను చూడకూడదు అనే విషయాన్ని వివరంగా వివరించారు మరియు తెలంగాణ రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య అధ్యక్షులు వేముల గౌరీ శంకర్రావు.వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టం చట్టం యొక్క ప్రాముఖ్యతను గురించి వివరించడం, మరియు శ్రీమతి, మీనా రామనాథం తెలంగాణ రాష్ట్ర వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ సభ్యు రాలు తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర కమిషన్ పని తీరును వివరించడం జరిగింది. మరియు తెలంగాణ రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమైక్య అధ్యక్షుడు శంకర్ లాల్ ఈ సంవత్సరం నినాదమైనటువంటి "సుస్థిర జీవనశైలికి సరళమైన జీవన విధానము" అనే అంశంపై వాతావరణం లో వచ్చే మార్పులు పర్యావరణ పరిరక్షణ కాలుష్య నియంత్రణ వినియోగదారుల అవసరాలు ఆర్థిక స్వలంబనం, సరళమైన సుస్థిర జీవన ప్రమాణాలను పెంపొందించడం కోసం వివరించడం జరిగినది, అనంతరం అగ్మార్క్ అగ్రికల్చరల్ గ్రేడింగ్ అండ్ మార్కెటింగ్ సంస్థ అగ్మార్క్ గుంటూరు బ్రాంచ్ నుండి వచ్చినటువంటి సైంటిస్ట్ పసుపు కారం నెయ్యి తదితర వస్తువుల కల్తీని ఏ విధంగా పరిశీలించవచ్చు అనే విషయాన్ని ప్రయోగాత్మకంగా వివరించడం జరిగింది అనంతరం వారోత్సవాలలో భాగంగా హైదరాబాద్ నారాయణగూడ లోని బాబు జగ్జీవన్ రామ్ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ కెప్టెన్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఎలిక్యూషన్, ఎస్సై రైటింగ్ కాంపిటీషన్స్ నిర్వహించడం జరిగింది ఎలక్యుషన్ ఎస్.ఐ రేటింగ్ కాంపిటీషన్ల లో ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలు పొందిన విద్యార్థులకు బహుమతులు సర్టిఫికెట్లు అందజేయడం జరిగినది, మరియు వినియోగదారుల ఉద్యమంలో చురుకుగా పని చేస్తున్నటువంటి తెలంగాణ రాష్ట్రంలోని వినియోగదారుల సంఘాల ప్రతినిధులకు సన్మానించడం జరిగినది. ప్రపంచ వినియోగ దినోత్సవ కార్యక్రమాలు విజయవంతం చేయడంలో కృషి చేసినటువంటి,క్యాట్ కో మీడియా ఇన్చార్జ్ పి. ఆర్. ఓ మెరుగు శ్రీనివాస్ రెడ్డి కన్స్యూమర్ టీ.వీ.ఈ.వెంకటేశ్వర్లు కార్యదర్శి క్యాట్కో ఉపాధ్యక్షులు పి.సంపత్ కుమార్ సంయుక్త కార్యదర్శి కె.విశ్వధర్రాజు గార్లకు అభినందనలు తెలియపరచడం జరిగింది.





# విద్యార్థులు కల్తీల మోసాలపై అవగాహన పెంచుకోవాలి..







**- డి. గోపాల్ నారాయణ క్యాట్కో వైస్ ప్రెసిడెంట్**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మార్చి 17 (నిజం చెపుతాం)ప్రపంచ వినియోగ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ విద్యానగర్లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు కల్తీలు మోసాలపై అవగాహన సదస్సును నిర్వహించడం జరిగినది అధ్యక్షుడుగా శ్రీ కే ప్రభు ప్రిన్సిపాల్ ,కామర్స్ డిపార్ట్మెంట్ హెడ్ అనిత రాణి కన్స్యూమర్ డిపార్ట్మెంట్ హెడ్ అందరు పాల్గొని ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయడం జరిగింది చీఫ్ గెస్ట్ గా డిస్ట్రిక్ కన్జుమర్ కమిషన్ మీడియేటర్ క్యాట్కో వైస్ చైర్మన్ డి గోపాల్ నారాయణ గారుశ్రీ సంపత్ కుమార్ క్యాట్కో వైఫ్ చైర్మన్ చీఫ్ గెస్ట్ గా పాల్గొని విద్యా ర్థు లకు 2019 కన్స్యూమర్ చట్టాలపై అవగాహన కలిగిస్తూ కల్తీలు మోసాలపై ప్రాక్టికల్ డెమో క్లాసెస్ను వివరించడం జరిగింది కళాశాల ప్రిన్సిపాల్ గారు చీఫ్ గెస్ట్ లకు సన్మానం చేయడం జరిగింది కల్తీల్లో పాలలో ఎలా కల్తీ చేస్తారు అలాగే తేనెలో కల్తీనేలా గుర్తించాలి విద్యార్థులు జాగ్రత్త పడాలని ఫుడ్ లో కల్తి జరుగుతుందని విద్యార్థులు జంక్ ఫుడ్ కు దూరంగా ఉండాలని బర్గర్ నూడుల్స్ బయట ఫుడ్ దూరంగా ఉండాలని ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలని ఎక్కడ వస్తువన్నా కొన్న బిల్లును తప్పగా తీసుకోవాలని ఎమ్మార్పీని ఎక్స్పైర్ డేట్ ను చూసి కొనాలని తెలియజేయడం జరిగింది విద్యార్థుల్లో మంచి చైతన్యం రావడం జరిగింది ప్రశ్నించే పద్ధతిని నేర్చుకోవాలని ఆన్లైన్ మోసాల్లో జాగ్రత్త పడాలని చీఫ్ గెస్ట్లు గోపాల్ నారాయణ,సంపత్ కుమార్ తెలియజేసి అవగాహన కల్పించడం జరిగింది.

## తూనికలు,కొలతల పై శిక్షణా తరగతులు...

**- సి.సి.ఐ తెలంగాణ ప్రెసిడెంట్ మామిడి భీమ్ రెడ్డి**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మార్చి 17 (నిజం చెపుతాం) కేంద్ర ప్రభుత్వము దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన ఉన్నత అధికారులకు మరియు వినియోగదారుల సంఘాల ప్రతినిధులకు జార ండ్ రాష్ట్రంలోని రాంచి లో తూనికలు,కొలతలపై రెండు రోజుల శిక్షణా తరగతులు నిర్వహిస్తుంది. ఈ శిక్షణా తరగతులకు తెలంగాణ రాష్ట్రము నుండి కన్స్యూమర్ కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు మామిడి భీమిరెడ్డిని ఎంపిక చేసి, వారికి ఆధునిక టెక్నాలజీతో తూనికలు, కొలతల శాఖపై శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. ఇందులో భాగముగా కేంద్ర ప్రభుత్వం చే గుర్తింపు పొందిన కన్స్యూమర్ కాన్ఫిడరేషన్ ఆఫ్ ఇండియా వినియోగదారులకు గత రెండు దశాబ్దాలుగా కృషి చేస్తుంది. మామిడి భీమ్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ శిక్షణా తరగతుల వలన సమాజంలో తూనికలు, కొలతలు లో జరుగుతున్న మోసాలపై మరింత అవగాహన కల్పించుకుని, తద్వారా వినియోగదారులను మరింత చైతన్యవంతులను చేయవచ్చు అని అన్నారు. ఈ శిక్షణా తరగతులకు నన్ను ఎంపిక చేసిన కన్స్యూమర్ కాన్ఫిడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ ఫౌండర్ అయిన డాక్టర్ అనంతశర్మకు మామిడి భీమ్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఘనంగా ప్రపంచ వినియోగదారుల దినోత్సవం

**- ముఖ్యఅతిథిగా మీనా రామనాథం కమిషన్ సభ్యురాలు**
**- డి గోపాల్ నారాయణ, డిస్టిక్ కన్స్యూమర్, మీడియేటర్**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మార్చి 17 (నిజం చెపుతాం)ఘనంగా ప్రపంచ వినియోగధారుల దినోత్సవం ను హైదరాబాద్ లో బిర్లా ఆ డి టో రి య ం ల ో కాట్కో,బిఐఎస్ ఆధ్వర్యంలో సాయంత్రం 6 గంటలకు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్టేట్ కన్స్యూమర్ కమిషన్ ప్రెసిడెంట్ మీనా రాంనాథన్ చీఫ్ గెస్ట్ గా అజరైయారు. ఈ కార్యక్రమంలో కన్స్యూమర్ బెస్ట్ యాక్టివిష్ట్ గా డి, గోపాల్ నారాయణను సన్మానం చేయడం జరిగింది. గౌరీ శంకర్ రావు,మరియు క్యాట్కో ప్రెసిడెంటు శంకర్ లాలు చౌరస్య, కాసు విశ్వాధర్ రాజు పాల్గొన్నారు.

## రాచాపూర్ లో సామాజిక తనిఖీ గ్రామసభ



నిర్మల్ డివిజన్ ప్రతినిధి, మార్చి 17,(నిజం చెపుతాం)లక్ష్మణ్ చందా మండలంలో బోరిగం, వడ్యాల్, పీచర , బాబాపూర్, చింతల్ చందా, మల్లాపూర్, రాచాపూర్ గ్రామాలలో 15వ విడత సామాజిక తనిఖీ గ్రామ సభలు నిర్వహించడం జరిగింది. రాచాపూర్ గ్రామంలో 27 పనులకు గాను 12 నెలలకు 38,60,189 రూపాయలు ఖర్చు చేయడం జరిగింది. వాటి మీద సామాజిక తనిఖీ బృందం డి ఆర్ పి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పరిశీలన చేసి గ్రామసభలో వివరించడం జరిగింది. 27 పనులలో ఈసీ చెక్ మేజర్ చేయలేదని, మాన్యువల్ ఇన్పుట్ డేటా షీట్ నిర్వహించడం లేదని, మరి మంజూరి ఏ విధంగా వచ్చాయి అని, ప్రతి సంవత్సరం లేబర్ బడ్జెట్ రిజిస్టర్ మెయింటెనెన్స్ లేదని, 27 పనులలో 9 పనులకే నేమ్ బోర్డ్స్ పెట్టించడం జరిగిందని, మిగతా వాటికి నేమ్ బోర్డ్స్ పెట్టించడం లేదని డిఆర్పి శ్రీనివాస్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకనైనా అన్ని పనులకు అన్ని రిజిస్టర్లు మెయింటెనెన్స్ చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ అమీర్ ఖాన్, ఏపీ ఓ ప్రమీల, ఎస్ఆర్పి రాజశేఖర్, వి ఆర్ పి గణేష్, ఆయా టి ఏ లు, పంచాయతీ సెక్రటరీలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, మరియు గ్రామ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

## తాజా మాజీ మంత్రిని కలిసిన ఎక్స్ సర్పంచ్ పెద్దోళ్ల లావణ్య మహేందర్



నిర్మల్ జిల్లా బ్యూరో, మార్చి 17(నిజం చెపుతాం) నిర్మల్ మండలం ముజ్గి గ్రామ ఎక్స్ సర్పంచ్ పెద్దోళ్ల లావణ్య మహేందర్ హోలీ సందర్భంగా మన నిర్మల్ మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి ని ఆదివారం నాడు మర్యాదపూర్వకంగా హోలీ శుభాకాంక్షలు తెలిపారు. మరియు గ్రామ నాయకులు,కార్యకర్తలు నాన%శీ% మహేందర్, కోల్కొండ నరసయ్య, కొండూరు నరసయ్య, కొండూరు ప్రసాద్, తదితర గ్రామస్తులు కలిశారు.

## ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం సందర్భంగా

# బంకల రవీందర్‌కి సన్మానం...

**- వనపర్తి జిల్లా కన్స్యూమర్ వెల్ఫేర్ సొసైటీ, క్యాట్కో మెంబర్ బంకల రవీందర్...**





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మార్చి 17 (నిజం చెపుతాం)ఘనంగా ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం హైదరాబాద్ ఆదర్శ్ నగర్ లోని బీఎం బిర్లా సైన్స్ సెంటర్ భాస్కర ఆడిటోరియంలో బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్(బి ఐ ఎస్) తెలంగాణ రాష్ట్ర విరియోగదారుల సంఘాల సమాఖ్య (క్యాట్కో) సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రంలోని వివిధ వినియోగదారుల సంఘాల ప్రతినిధులు మరియు మానక మిత్ర సభ్యులు, విద్యార్థులు, వినియోగదారులు భారీ సంఖ్యలో హాజరు కావడం జరిగినది, వినియోగదారుల హక్కుల గురించి చురుకుగా పని చేస్తున్నటువంటి బంకల రవీందర్, కన్స్యూమర్ ఆక్టివిస్ట్,క్యాట్కో మెంబర్, అవగాహన కార్యక్రమాలు చేయడం ద్వారా వినియోగదారుల హక్కుల గురించి నిరంతరం కష్టపడుతూ, ప్రజల్లో చైతన్యం చేస్తున్న సందర్భంగా గుర్తించి నేడు ప్రపంచ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా బంకల రవీందర్ క్యాట్కో మెంబర్ ని ఘనంగా సన్మానించిన, మీనా రామనాథం తెలంగాణ రాష్ట్ర వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ సభ్యురాలు, మరియు క్యాట్కో చైర్మన్ శంకర్ లాల్ చౌరశ్య, క్యాట్కో వైస్ ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లు.

## ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం సందర్భంగా దొంతి శిల్ప రెడ్డి కి సన్మానం...

**- క్యాట్కో మెంబర్ దొంతి శిల్ప రెడ్డి**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మార్చి 17 (నిజం చెపుతాం)ఘనంగా ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం హైదరాబాద్ ఆదర్శ్ నగర్ లోని బీఎం బిర్లా సైన్స్ సెంటర్ భాస్కర ఆడిటోరియంలో బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్(బి ఐ ఎస్) తెలంగాణ రాష్ట్ర విరియోగదారుల సంఘాల సమాఖ్య (క్యాట్కో) సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రంలోని వివిధ వినియోగదారుల సంఘాల ప్రతినిధులు మరియు మానక మిత్ర సభ్యులు, విద్యార్థులు, వినియోగదారులు భారీ సంఖ్యలో హాజరు కావడం జరిగినది, వినియోగదారుల ఉద్యమంలో మహిళలు చురుకుగా పని చేస్తున్నటువంటి దొంతి శిల్ప రెడ్డి, క్యాట్కో సభ్యురాలు,ఎన్నో గొప్ప గొప్ప కార్యక్రమాలు చేయడం ద్వారా వినియోగదారుల హక్కుల గురించి నిరంతరం కష్టపడుతూ, ప్రజల్లో చైతన్యం చేస్తున్న సందర్భంగా గుర్తించి నేడు ప్రపంచ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా శిల్పా రెడ్డి క్యాట్కో మెంబర్ ని ఘనంగా సన్మానించిన, మీనా రామనాథం తెలంగాణ రాష్ట్ర వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ సభ్యురాలు

## ఘనంగా ప్రపంచ వినియోగదారుల దినోత్సవం

**- క్యాట్కో రాష్ట్ర అధ్యక్షులు శంకర్ లాల్ చౌరస్య**





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మార్చి 17(నిజం చెపుతాం)సరోజినీ నాయుడు మహిళ విశ్వవిద్యాలయంలో తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల వినియోగదారుల వ్యవహారాల శాఖ డి.ఎస్.ఓ రమేష్ ఆధ్వర్యంలో ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య(క్యాట్కో) అధ్యక్షులు శంకర్ లాల్ చౌరస్య గౌరవాధ్యక్షులు వేముల గౌరీ శంకర్రావు ఉపాధ్యక్షులు పి. సంపత్ కుమార్ సంయుక్త కార్యదర్శి విశ్వేధర్రాజు ఏ. శివ పార్వతి, డిసిఐసి హైదరాబాద్ జిల్లా కన్వీనర్ చంద్రశేఖర రావు, మరియు కళాశాల విద్యార్థులు, రేషన్ షాప్ డీలర్లు, మరియు పౌర సరఫరాల శాఖ అధికారులు, పాల్గొనడం జరిగింది ఈ సమావేశంలో తూనికలు కొలతల శాఖ అధికారులు తూనికలు కొలతల్లో జరిగే మోసాలపై వివరించడం జరిగింది ఈ సంవత్సరం నినాదం "స్థిరమైన జీవనశైలికి సరియైన పరివర్తన" అంశంపై మరియు వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టం ప్రాముఖ్యత గురించి వినియోగదారుల సంఘాల ప్రతినిధులు వివరించడం జరిగినది.

## ప్రతి ఒక్కరూ సేవా గుణాన్ని అలవర్చుకోవాలి: డీసీసీ అధ్యక్షులు



నిర్మల్ జిల్లా బ్యూరో, మార్చి 17(నిజం చెపుతాం)ప్రతి ఒక్కరూ సేవా గుణాన్ని అలవర్చుకోవాలని డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు అన్నారు. మామడ మండలం కమల్ కోట్ గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విజయ్ కుమార్ రెడ్డి, నరేష్ రెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థిని, విద్యార్థులకు సోమవారం స్కూల్ బ్యాగులు, పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఉన్నత స్థాయికి ఎదిగిన తర్వాత మరొకరికి సహాయం అందించాలని కోరారు. విజయ్ కుమార్ ఎటువంటి లాభాపేక్ష లేకుండా పెద్ద మనసుతో ముందుకు వచ్చి విద్యార్థులకు సహాయం అందచేయడం ఆనందంగా ఉందన్నారు. విద్యార్థులు చిన్నప్పటి నుంచి లక్ష్యాలను పెట్టుకొని కష్టపడి చదువుకొని ఉన్నత స్థాయికి చేరాలన్నారు. పాఠశాలలో అదనపు గదులు వంటగది నిర్మాణానికి నిధులు కేటాయించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ,డీసీసీ అధ్యక్షులకు వినతి పత్రం అందజేశారు. సంబంధిత మంత్రితో మాట్లాడి మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు భుజంగా శ్రీనివాస్ రెడ్డి ,మాజీ ఎంపీపీ జైసింగ్ ,ఏఎంసీ వైస్ చైర్మన్ ఈటల శ్రీనివాస్ ,కర్ణాకర్ రెడ్డి,మాజీ ఏఎంసీ చైర్మన్ ఏనుగు లింగారెడ్డి ,మాజీ ఎంపీపీ వకీల్,పాడాల శ్రీనివాస్ కాళగిరి గంగారెడ్డి ,కాళగిరి నరేష్ రెడ్డి ,నల్ల లింగ రెడ్డి ,భోజన్న,అన్వర్,సల్కం శేఖర్,మంగు లింగన్న ,రఫీ,ఉమేష్ రెడ్డి ,సిరాజ్,తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం 2005 అన్ని శాఖలలో సక్రమంగా అమలయ్యేలా చూడాలి



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో మార్చ్ 17 (నిజం చెప్పుతాం)సమాచార హక్కు చట్టం 2005 అన్ని శాఖలలో సక్రమంగా అమలయ్యేలా చూడాలని కోరుతూ సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ కు వినతి పత్రం అందజేయడం జరిగింది. సమాచార హక్కు చట్టం – 2005 ను జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖ కార్యాలయాలలో సక్రమంగా అమలయ్యేలా చూడాలని కోరారు. సహ దరఖాస్తుల విషయంలో చట్టానికి లోబడి అధికారులు పనిచేసేలా చూడాలని, సమాచార హక్కు చట్టంపై అధికారులకు, ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని పేర్కొన్నారు. సమాచార హక్కు చట్టం 2005 లోని సెక్షన్ 6(1) ప్రకారం సంబంధిత అధికారులు దరఖాస్తుదారునికి సహకరించాల్సి ఉండగా దానిని ఎవరు పట్టించుకోవడం లేదనీ, దరఖాస్తుదారుడు కోరుతున్న సమాచారం అదే ప్రభుత్వ యంత్రాంగానికి చెందినది కానట్లయితే ఆ దరఖాస్తును పౌర సమాచార అధికారి సంబంధిత ప్రభుత్వ యంత్రాంగానికి సెక్షన్ 6(3) ప్రకారం పంపించాల్సి ఉన్నప్పటికీ, అసలు దరఖాస్తులే తీసుకోకుండా తిరస్కరిస్తున్నారనీ, ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమాచార హక్కు చట్టం బోర్డులోని అధికారుల పేర్లలో మార్పులు చేర్పులు చేయడం లేదని, అధికారుల సమాచారం కరెక్ట్ గా ఉండేలా చూడాలని, జిల్లాలో సమాచార హక్కు చట్టం సక్రమంగా అమలు జరిగేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ రాష్ట్ర కార్యదర్శి సుభాష్ , జిల్లా అధ్యక్షుడు సిహెచ్ వినోద్ కుమార్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ సాదిక్, తదితరులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి అల్లోల



నిర్మల్ డివిజన్ ప్రతినిధి, మార్చి 17(నిజం చెపుతాం)కోరిపెల్లి మధుసూదన్ రెడ్డి శాంతినగర్,నిర్మల్ టౌన్ , లో ఇటీవల అనారోగ్యంతో మరణించారు. విషయం తెలిసిన మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి బాధిత కుటుంబన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మరియు అదేవిధంగా నిర్మల్ మండలం ఎల్లపెల్లి గ్రామంలో అల్లోల విద్యాసాగర్ రెడ్డి (ఎల్లపెల్లి మాజీ సర్పంచ్)ను అనారోగ్యంతో భాధపడుతున్న విషయం తెలుసుకొని మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి గారు తన ఆరోగ్యం విషయాలు అడిగి తెలుసుకున్నారు.వీరితో పటు అల్లోల గోవర్ధన్ రెడ్డి, శ్రీనివాస్ పిఎ,శ్రీకాంత్ యాదవ్, మహేష్,వంశీ ,రవి, గజేందర్, వినయ్, రవి, వేణుగోపాల్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

## తెలంగాణ యువతులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసింది

**- నిండు సభలో మంత్రి పొన్నం ప్రభాకర్ కల్యాణ లక్ష్మికి తులం బంగారం ఇవ్వలేమని చెప్పడం సిగ్గుచేటు**



షాద్ నగర్ నిజం చెపుతాం మార్చ్ 17 ఇప్పుడు పెళ్లి చేసుకోకండి. మేము అధికారంలోకి వచ్చాక తులం బంగారంతో కలిపి కల్యాణ లక్ష్మి పథకానిస్తాం అని ఎన్నికల ప్రచారంలో ప్రగల్బాలు పలికిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక తెలంగాణ యువతులను మోసం చేసిందని ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కల్యాణ లక్ష్మి పథకానికి పేరు మార్చి కల్యాణమస్తు పేరు పెట్టారే తప్ప తులం బంగారాన్ని మర్చిపోయారని, ఈ విషయాన్ని సభలో ప్రస్తావిస్తే మంత్రి పొన్నం ప్రభాకర్ కళ్యాణమస్తుకు తులం బంగారం ఇవ్వలేమని చెప్పడం సిగ్గుచేటని విమర్శించారు. తెలంగాణ వ్యాప్తంగా ఎంతోమంది పేద ప్రజలు, యువతులు కళ్యాణమస్తు ద్వారా తులం బంగారం వస్తుందని ఆశపడ్డారని, నేడు ప్రభుత్వము తులం బంగారం ఇవ్వలేమని చెప్పడంతో వారి ఆశలు అడియాశలు అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరును ప్రజలు గమనిస్తున్నారని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చ బాధ్యత ప్రభుత్వంపై ఉందని శాసనమండలిలో ఆయన ప్రస్తావించారు. ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలో జీవో 317 అంశం కూడా ఒకటని, ఈ జీవోను ఎత్తివేస్తారా? ఎత్తివేయరా? అనే విషయంపై ప్రభుత్వం స్పష్టత నివ్వాలని కోరారు. ఎన్నికల సమయంలో జీవో 317 పై సీఎం రేవంత్ రెడ్డి ఎన్నో వ్యాఖ్యలు చేశారని, మెడపై తలకాయ ఉన్నోడు 317 జీవో అమలు చేస్తారా? అని ప్రశ్నించిన వాళ్లు ఇప్పుడు ఈ సమస్యకు పరిష్కారం చూపలేరా? అని సభ దృష్టికి తీసుకెళ్లారు. ఉద్యోగులు డి ఏ అడగొద్దు అని సీఎం చెప్పడం దేనికి నిదర్శనమని, ఉద్యోగుల సమస్యలను పరిష్కరించవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని గుర్తు చేశారు.

## మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు



**- కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.**

శేరిలింగంపల్లి, మార్చ్ 17 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీక అని కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. శేరిలింగంపల్లి డివిజన్ లోగల ఇందిరానగర్ లోని "మస్జీద్-ఈ- హజా దిలవర్ షా బేగం" మస్జీద్ వద్ద ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ముఖ్య అతిధులుగా శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పాల్గొన్నారు. సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లింలకు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్ష విడిపించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ...ఇఫ్తార్ విందులో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. రంజాన్ మాస విశిష్టతను కొనియాడారు. అన్ని మతాలు చెప్పేది ఒక్కటేనని, మనషులంతా సోదర భావంతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో రహీం భాయ్, షఫి భాయ్, అజ్జు భాయ్, సయ్యద్ నయీమ్, ఆఫ్జల్, ఖాసీం, మహముద్, సత్తార్, సలీం, ఇక్బాల్, ఫరీద్, యూసుఫ్, నదీమ్, అహ్మద్, ఖలీల్, ముస్లిం సోదరుల తదితరులు పాల్గొన్నారు.

# గోనే స్వామి ఇంటిని కూల్చివేసిన ఫారెస్ట్ అధికారులపై చర్యలు తీసుకోవాలి.కుటుంబానికి న్యాయం చేయాలి

**- జే. రాజు సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి**



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో మార్చ్ 17 (నిజం చెప్పుతం)ఖానాపూర్ మండలంలోని రంగాపేట్ కొత్తగూడెంలో గోనె స్వామి,గోనె స్వామి కూతురు గోనె మల్లీశ్వరి కుటుంబ గుడిసెను కూల్చిన ఫారెస్ట్ అధికారులపై చర్యలు తీసుకోవాలని,కుటుంబానికి న్యాయం చేయాలని సిపిఐ (ఎంఎల్ )న్యూ డెమోక్రసీ పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్మల్ జిల్లా కలెక్టరేట్ ఎదుట సమస్య పరిష్కరించేంతవరకు నిరవధిక ధర్నా కొనసాగుతుంది.ఈ సందర్భంగా ,సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి జె. రాజు, మాట్లాడుతూ ఖానాపూర్ మండలంలో రంగాపేట్ కొత్తగూడెంలో దాదాపు 40 కుటుంబాలు తరతరాలుగా భూ పోరాటం ద్వారా సాధించుకున్న స్థలంలో గోనె స్వామి,కూతురు గోనె మల్లేశ్వరి ఇంటికి, గ్రామ పంచాయతీలో 2005 నుండి 2009 వరకు ఇంటి ట్యాక్స్ చెల్లించడం జరిగింది. మరియు గత కాంగ్రెస్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం హయంలో 2008లో ఇందిరమ్మ ఇల్లు కూడా మంజూరు అయి,12 వేల రూ మంజూరు అయింది. పునాది, కొంత గోడ లేపి అప్పటినుండి నివాసముంటున్నారు. వీరితోపాటు 14 మందికి ఇందిరమ్మ ఇండ్లు కూడా మంజూరైనవి. ప్రభుత్వం కరెంటు, మంచినీళ్లు, రోడ్డు సౌకర్యాలు కూడా ఏర్పాటు చేసింది. ఈ గుడిసెను తేదీ 5.3.2025 నాడు ఎఫ్ఆర్ఓ పేరు మీద రెండు నోటీసులు అనగా 16.1.2025, 12.02.2025 తేదీలతో రెండు నోటీసులు ఇచ్చి ఏడవ తేదీ నాడు, ఇంటిని (గుడిసె)ను అక్రమంగా, దౌర్జన్యంగా కూల్చి వేసినారు. వీరికి ఈ ఇల్లు తప్ప ఎటువంటి భూమి కానీ, ఇల్లుకానీ లేకపోవడంతో ఏడో తేదీ నుండి నేటి వరకు ఎర్రటి ఎండలో రోడ్డుమీద గోనే స్వామి కుటుంబం ముసలవ్వ, చిన్నపిల్లలతో నివాసం ఉంటున్నారు. స్థానిక ఫారెస్ట్ అధికారులు కొంతమంది చోట లీడర్ల మాయ మాటలు విని ఒక నిరుపేద కుటుంబాన్ని లక్ష్యం చేసుకుని దుర్మార్గంగ వ్యవహరించడం సిగ్గుచేటు . రాజ్యాంగం కల్పించిన జీవించే హక్కును కాలరాయడం ఎంత వరకుసమంజసం అని ప్రశ్నించారు. ఎఫ్ ఆర్ ఓ చర్య వల్ల రోడ్డుమీద పాములు, తేల మధ్య భయభ్రాంతులతో జీవిస్తున్న గోన స్వామి కుటుంబానికి ఏమైనా హాని జరిగితే ఖానాపూర్ ఎఫ్ఆర్ఓ బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.అనంతరం కలెక్టర్ కి వినతిపత్రం సమర్పించారు. డి ఎఫ్ ఓ తో చర్చించి పరిష్కారం చేస్తామని కల్లెక్టర్ గారు హామీ ఇచ్చారు.రోడ్డు మీద జీవిస్తున్న కుటుంబం కి హామీ ఇవ్వడం కాదని,తక్షణమే పరిష్కరించాలని,అప్పటివరకు ధర్నా కొనసాగుతుందని పార్టీ నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఖానాపూర్ డివిజన్ కార్యదర్శి సునారికారి రాజేష్, జిల్లా నాయకులు సింగరి వెంకటేష్, ఖానాపూర్ డివిజన్ నాయకులు దుర్గం లింగన్న, గూట్ల ప్రసాద్, గోనె స్వామి, గోగు శేఖర్, రేగుల గంగన్న, మచ్చ కైలాస్, మాన్క శ్రీనివాస్, గోగు భూమక్క, గూట్ల రజిత, నైతం లింగు బాయి,లి తదితరులు పాల్గొన్నారు

# అభివృద్ధి చేసే నాయకుడిపై అబద్ధాలు ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ ప్రతినిధులు

**- బీఆర్ఎస్ సోషల్ మీడియా నాయకులు మజర్**

బోథ్ నియోజకవర్గ ప్రతినిధి మర్చి 17 ( నిజం చెపుతాం ) : 60 ఏండ్ల కాంగ్రెస్ చీకటి పాలనలోంచి బయటపడ్డ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారి చేతిలో బంగారు తెలంగాణ దిశగా అభివృద్ధి చెందింది. అందులో భాగంగా ప్రత్యేకంగా రాష్ట్రంలో విద్య వైద్యంపై గత బీఆర్ఎస్ ప్రభుత్వం దృష్టి పెట్టి రాష్ట్రంలో దాదాపు 1000 కి పైగా గురుకుల గిరిజన ఆశ్రమ మైనార్టీ బీసీ పాఠశాలలను అభివృద్ధి చేసి ముందుకు నడిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 15 నెలల్లోనే ఫుడ్ పాయిజన్ వల్ల 49 మంది విద్యార్థులను పొట్టనపెట్టుకుంది ఇదే కాంగ్రెస్ ప్రభుత్వం కాదా ఏద్దేవా చేశారు మజర్ మెస్ చార్జీలు పెంచింది ఎలుకలు తినడానికా మెస్ చార్జీలు పెంచి తర్వాత వేల మంది విద్యార్థులను ఆసుపత్రుల పాలు చేసింది ఇదే రేవంత్ రెడ్డి ప్రభుత్వం కాదా మెస్ చార్జీలు పెంచితే పాఠశాలలో వంటలు చేయడానికి పాడైన వంకాయలు,ఇతర కూరగాయలు ఉంటాయా అని మండి పడ్డారు మొత్తానికి ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో ముమ్మరంగా జరిగినయి అంటే అవి కేవలం ఎలుక కాట్లు, కుక్క కాట్లు, పాము కాట్లు, కరెంటు షాకులు తప్ప పెద్దగా ఉద్ధరించింది ఏది లేదు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న తప్పులను కప్పిపుచ్చుకునేందుకే అబద్ధాల



ప్రతినిధిని పెట్టుకొని అభివృద్ధి కోసం, నియోజకవర్గ అవసరాల కోసం, నియోజకవర్గ ప్రశ్నిస్తున్న ఎమ్మెల్యే అనిల్ జాధవ్ గారిని తప్పుగా గుర్తించి రాజకీయ పబ్బం కోసం పన్నగాలు చేపడుతున్నారు తప్ప ఏమీ లేదు అని నిజంగా కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే విద్యార్థుల పట్ల బాధ్యత ఉంటే దర్యాప్తులు ఎందుకు చేయలేదు అని వారి కుటుంబాలను ఎందుకు పరమర్శించలేదు అని అండగా ఎందుకు నిలబడలేదో చెప్పాలి అని కాంగ్రెస్ నాయకుల కు సవాల్ విసిరారు.

# ప్రజా సమస్యలపై నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు

**- నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

నిర్మల్ కలెక్టరేట్ మార్చి 17 (నిజం చెబుతాం ప్రతినిధి) ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి కలెక్టర్ దరఖాస్తులను స్వీకరించారు. రైతు రుణమాఫీ, విద్య, వైద్యం, వ్యవసాయం, పింఛన్లు, ధరణి, భూ సమస్యలు, డబుల్ బెడ్ రూమ్, రైతు రుణమాఫీ వంటి సమస్యలను పరిష్కరించాలని ప్రజలు తమ అర్జీలను సమర్పించారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి దరఖాస్తులను నిర్ణిత గడువులోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. శాఖల వారీగా ఇప్పటివరకు పెండింగ్ లో ఉన్న దరఖాస్తులు, సీఎం ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈరోజు ప్రజావాణిలో వివిధ శాఖలకు సంబంధించి 86 అర్జీలు వచ్చాయని తెలిపారు. శాఖల వారీగా వచ్చిన దరఖాస్తులను పరిష్కరించినప్పుడు వాటికి సంబంధించిన వివరాలను క్లుప్తంగా రిమార్కుల విభాగంలో పొందుపరుచాలని ఆదేశించారు. దరఖాస్తుదారులకు పరిష్కారానికి సంబంధించిన వివరాలను అందజేయాలన్నారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ఎండలు తీవ్రస్థాయిలో ఉన్నందున, జిల్లాలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలను చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు త్రాగునీటి సమస్య లేకుండా చూడాలన్నారు. వడదెబ్బతో అనారోగ్యానికి గురై ఆసుపత్రులకు వచ్చే రోగులకు అన్ని రకాల మందులు, సెలైన్ బాటిళ్లు, ఓఆర్ఎస్ పొట్లాలు తగినన్ని అందుబాటులో ఉంచాలన్నారు. మొక్కలు ఎండిపోకుండా ఉండేందుకు ఎప్పటికప్పుడు నీటిని అందించాలన్నారు. జిల్లాలో కొయ్య బొమ్మల తయారీకి ఉపయోగించే పోనికి కర్రను సమకూర్చుకోవడానికి పొనికి వనాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తున్నందుకు డిఆర్డిఓ విజయలక్ష్మి ని కలెక్టర్ అభినందించారు. జిల్లా అధికారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సమకూర్చిన స్టీల్ నీళ్ల సీసాలను కలెక్టర్ అధికారులకు అందించారు. ప్లాస్టిక్ వాడకం



తగ్గించడంలో భాగంగా స్టీల్ నీళ్ళ సీసాల వైపు మళ్లిన అధికారులను కలెక్టర్ అభినందించారు. అన్ని కార్యాలయాల్లో ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిర్మూలించాలని ఈ కలెక్టర్ సందర్భంగా తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డిఓ రత్నకళ్యాణి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# చేతులకు బొగ్గలు వచ్చిన అరచేతులు గాయాలైన పనులు చేస్తున్నారు రోజు కూలి 700 రూ ఇవ్వాలని డిమాండ్ చేశారు

**- తెలంగాణ కార్మిక సంఘం బికేఎంయు జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్ధుల జంగయ్య డిమాండ్**

షాద్ నగర్ నిజం చెపుతాం మార్చ్ 17 ఫరూక్నగర్ మండల పరిధిలో మొగిలిగిద్ద గ్రామంలో ఉపాధి కూలీలు పనులు చేస్తున్న ప్రదేశానికి వెళ్లి పనులను తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్ధుల జంగయ్య పరిశీలన చేశారు. ఈ సందర్భంగా బుద్ధుల జంగయ్య తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ వేసవికాలంలో కనీస సౌకర్యాలు లేకుండా ఉపాధి కూలీలతో పనులు చేస్తున్నారని ఇదెక్కడి న్యాయమని ఆయన ప్రశ్నించారు. ఉపాధి కూలీలకు నీడ కోసం టెంటూ మంచినీళ్లు వైద్య కిట్టు రవాణా సౌకర్యం పారా గడ్డపార అన్ని కూడా ప్రభుత్వమే ఏర్పాటు చేయాలి, కానీ అవేవీ ఏర్పాటు చేయకుండా ఎండలో చాలీచాలని కూలీలు ఇస్తూ పనులు చేస్తున్న ప్రభుత్వం సమాధానం చెప్పాలని ఆయన అడిగారు. ఉపాధి కూలీలు మట్టి పనులు చేస్తున్నారు కాబట్టి నిర్మాణ కూలీలుగా లెక్కగట్టి ఎన్ఆర్ఇజిఎస్ కూలీలందరికీ ఇన్సూరెన్స్ కార్డులు ఇవ్వాలని ఆయన కోరారు. వేసవికాలం కాబట్టి భూమి తవ్వకానికి అనుకూలంగా లేకుంటది కావున ప్రభుత్వం అధికారులు అర్థం చేసుకొని ప్రతివారం కూలీల అకౌంట్లో కూలి డబ్బులు వెయ్యాలని చేతులకు బొగ్గలు వచ్చిన అరచేతులు గాయాలైన పనులు చేస్తున్నారు రోజు కూలి కూలి 700 రూ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ పరిశీలన కార్యక్రమంలో పాల్గొన్న వారు టెక్నికల్ అసిస్టెంట్ సత్తయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ శీను, ఫీల్డ్ అసిస్టెంట్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు జి వెంకటేష్,



బి కే ఎం యు జిల్లా కోశాధికారి ఎం కృష్ణ, బి కే ఎం యు గ్రామ కార్యదర్శి జి జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# మాసబ్ ట్యాంక్ బ్రిడ్జికి త్వరలో మరమ్మతుల పనులు...

గండిపేట్, మార్చి 17 (నిజం చెపుతాం): మాసబ్ ట్యాంకు బ్రిడ్జికి త్వరలో మరమతుల పనులు కొనసాగిస్తున్నట్లు జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులు తెలిపారు. ఈ పనులను ట్రాఫిక్ ను దృష్టిలో ఉంచుకొని పనులను కొనసాగిస్తామని ఈఈ లాల్ సింగ్ తెలిపారు. వర్షాకాలంలో బ్రిడ్జి కింది నుంచి వెళుతున్న వారిపై బ్రిడ్జి లీకై వాటర్ పడుతుందని, అంతేకాకుండా జెంట్స్ లీక్స్ అయ్యాయని అందుకోసం పనులను చేపడుతున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ పనులు సుమారు 20 రోజులపాటు కొనసాగుతాయని అందుకోసం వారంలో రెండు మూడు రోజులు పనులు కొనసాగుతాయని పేర్కొన్నారు. ట్రాఫిక్కు ఇబ్బందులు ఉండకుండా ట్రాఫిక్ అడిషనల్ కమిషనర్ సూచనల మేరకు పనులను కొనసాగిస్తామని చెప్పారు. సుమారు 46 లక్షలతో ఈ మరమ్మతు పనులు కొనసాగుతాయని తెలిపారు. గతంలో 2000 సంవత్సరంలో 21 పిల్లర్లతో ఈ బ్రిడ్జిని అప్పటి రాష్ట్ర సీఎం చంద్రబాబు నాయుడు హయంలో ప్రారంభించినట్లు, ఈ పనులను ట్రాఫిక్ అడిషనల్ కమిషనర్ సూచనల మేరకు ట్రాఫిక్కు ఇబ్బంది కలగకుండా పనులను కొనసాగిస్తామని తెలిపారు. అయితే ముందుగా ఒకవైపు చేసిన తర్వాత మరోవైపు మరమ్మతు పనులను చేపడతామని అందుకోసం వాహనదారులు గమనించి, నెమ్మదిగా వెళ్లాల్సి వస్తుందని తెలిపారు.

# నిందితుడిని ఆమనగల్ కోర్టులో హాజరు

**- మాడ్గుల సర్కిల్ ఇన్ స్పెక్టర్ వేణుగోపాల్ రావు...**

మాడ్గుల మార్చి 17 (నిజం చెప్పుతాం):మాడ్గుల మండలంలోని కొలుకులపల్లి విజయదుర్గ వైన్స్ లొ గత రెండు నెలల క్రితం చోరీ జరగగా వైన్స్ నిర్వాహకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న తరుణంలో సోమవారం నిందితుడు మండలంలోని చౌటకుంట తండాకు చెందిన నేనావత్ సాయికుమార్ ను మండల కేంద్రంలోని ఎక్స్ రోడ్ వద్ద అదుపులోనికి తీసుకొని ఆమనగల్ కోర్టులో హాజరు పరిచినట్లు సిఐ వేణుగోపాలరావు తెలిపారు.



# డ్రగ్స్,సైబర్, నేరాలపై అవగాహన కార్యక్రమం..

**- నేరేడుచర్ల పోలీస్ స్టేషన్ పరిధిలో**

నేరేడుచర్ల మార్చి 17 (నిజం చెపుతాం న్యూస్):ఎస్పీ కె నరసింహా ఐపిఎస్ ఆదేశాల మేరకు నేరేడుచర్ల ఎ.స్సై రవీందర్ నాయక్ , మండల కేంద్రంలోని సోమవారం.చిల్లేపల్లి మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల కళాశాల లో సైబర్ నేరాలు, మహిళల భద్రత, షీ టీమ్స్, గంజాయి, డ్రగ్స్ మత్తుమందులపై, రోడ్డు ప్రమాదాలపై పోలీసు కళాభృందంతో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. ఎ.స్సై.రవీందర్ మాట్లాడుతు జిల్లా ఎస్పి కె నరసింహ ఐ.పి.ఎస్.అధ్వర్యంలో సైబర్ నేరాలపై, మహిళల భద్రత, గంజాయి డ్రగ్స్ మత్తు మందులు,గుట్కాపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు.సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దు, బ్యాంక్ ఖాతా,ఎ.టి.ఎం.కార్డ్ వివరాలు, ఓ టీ.పీ.వివరాలు ఇతరులకు తెలపవద్దు, ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దు. బెట్టింగ్ యాప్ లకు దూరంగా ఉ ండాలి,మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరినారు.సైబర్ మోసాలపై1930.టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగే రోడ్డు నియమ నిబంధనలు తెలుసుకోవాలని అతివేగం ప్రయాణించవద్దు అని వేధింపులపై డయల్ 100,కుసమాచారం ఇవ్వాలని తెలిపినారు. వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు. వ్యక్తిగత ఫోటోలను డీ.పీ. లుగా పెట్టుకోవద్దని చెప్పారు.మొబైల్ యాప్ లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దు అని తెలిపారు. యువత చెడు వ్యసనాల బారిన పడొద్దు అన్నారు.గంజాయి మత్తుమందులకుసంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిస్తే తప్పకుండా పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని తెలియజేశారుఅనంతరం పోలీసు కళబృందం వారు చక్కటి సాంస్కృతిక, పాటలతో విద్యార్థినిలకు అవగాహనకల్పించారు ఈ కార్యక్రమం నందు మహాత్మ జ్యోతిబాపూలే కళాశాల ప్రిన్సిపల్ అనుకరణ,కళాబృందం ఇంచార్జ్ యల్లయ్య, గోపయ్య, చారి ,గురులింగం, నాగార్జున విద్యార్థినిలు, పాల్గొన్నారు.





# జాతీయ పురస్కారం అవార్డు అందుకున్న భీమపంగు విజయ

హుజూర్ నగర్ మార్చి 17 నిజం చెపుతాం న్యూస్ పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్స్ 9 వ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా స్వేచ్ఛ ఉమెన్స్ ఆర్గనైజేషన్ (ఎన్జీఓ) వ్యవస్థాపక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ భీమపంగు విజయ వారు చేపడుతున్న వివిధ సామాజిక సేవ రంగములలో ఉత్తమ సేవలందించినందుకు వారిని గుర్తించి గుంటూరు జిల్లా పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపక తిరుమల శెట్టి ఉమాశంకర్ అధ్యక్షులు వారు భీమ పంగు విజయ కు మెమొంటో మెడల్ వేసి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సన్మానించి డొక్కా సీతమ్మ జాతీయ పురస్కార అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. వివిధ రంగాలలో సేవలందిస్తూ నేను చేస్తున్న సామాజిక కార్యక్రమాలను గుర్తించి నన్ను ఆహ్వానించి అవార్డును అందజేసినందుకు సంతోషం వ్యక్తం చేస్తూ. ఇలా ప్రతి ఒక్కరు మానవత దృక్పథంతో ప్రతి ఒక్కరు ఇలాంటి సామాజిక కార్యక్రమాలు చేయాలని ఆకాంక్షిస్తూ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్స్ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.



# జడ్.పి.హెచ్.ఎస్. దిర్శించర్ల లో పదోవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం..

నేరేడుచర్ల మార్చి 17 (నిజం చెపుతాం న్యూస్):జడ్.పి.హెచ్.ఎస్ దిర్శించర్ల పాఠశాలలో గెజిటెడ్ హెడ్మాస్టర్ పి సత్యనారాయణ రెడ్డి అధ్యక్షతన సోమవారం పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం జరిగినది ఈ కార్యక్రమంలో పదవ తరగతి విద్యార్థులు తమ తమ అనుభవాలను ఉపాధ్యాయుల ద్వారా నేర్చుకున్న విషయాలను ఉపాధ్యాయుల పట్ల మేము ఎంతో క్రమశిక్షణతో మంచి విద్యాభ్యాసాన్ని పొందినామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టర్ పి.సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ రేపు జరగబోవు 10వ తరగతి పరీక్షల్లో 100% ఫలితాలు తో పాటు మండల స్థాయిలో అగ్రస్థానంలో ఉండే విధంగా మీరంతా కష్టపడి మంచి ఫలితాలను తీసుకురావాల్సిందిగా కోరుతూ పిల్లలకు ఆశీస్సులు అందించారు తదనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాల తో విద్యార్థులనుఉ పాధ్యాయులనుఆనందపరిచారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ మామిళ్ల శ్రీనివాస్ రెడ్డి,పాఠశాల ఉపాధ్యాయ బృందం జి శ్రీదేవి,వి శ్రీనివాసరావు,జె శ్రీనివాస్,సిహెచ్ ప్రభాకర్ రెడ్డి, ఏ అశోక్,ఎన్ విజయకుమార్, సైదా బి,నూర్జహాన్, పిడి శ్రీనివాస్, నెల్సన్ రాములు ఇందిరా పాల్గొన్నారు




# రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన సదస్సు



**- ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలను సూచిస్తున్న కోదాడ ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్**

కోదాడ, మార్చి 17 (నిజం చెపుతాం)రోడ్డు ప్రమాదాల నివారణ పైన అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ తెలిపారు. సోమవారం కోదాడ పట్టణంలోనీ ఖమ్మం క్రాస్ రోడ్ లో ఆటో డ్రైవర్లకు, వాహన చోదకులకు ట్రాఫిక్ నియమాలను పాటించాలని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాఫిక్ ఉల్లంఘిస్తూ ఆటోలను నిర్లక్ష్యంగా నడిపిన డ్రైవర్ల పై కఠిన చర్యలు తీసుకుంటామనీ ట్రాఫిక్ ఎస్సై మల్లేష్ హెచ్చరించారు. పట్టణంలో ఆటో డ్రైవర్లకు రోడ్డు ప్రమాదాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ట్రాఫిక్ ఎస్సై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటోలు, మినీ టాటా ఏసీ వాహనాల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దని సూచించారు. హైవేలో వెళ్లేటప్పుడు యూటర్న్ వద్ద తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఆటోలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులు మీ దృష్టికి వస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు.ప్రజలకు ఇబ్బంది కలిగించే అకతాయిలపై చర్యలు తప్పవని హెచ్చరించారు. డ్రైవర్లంతా డ్రైవింగ్ లైసెన్స్-ఆర్‌సీ ఉంచుకోవాలని చెప్పారు. నిబంధనలకు విరుద్ధంగా తిరుగుతున్న ఆటోలను కట్టడి చేసేందుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు

**- ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం.**

నేరేడుచర్ల మార్చి, 17 (నిజం చెపుతాం న్యూస్ ): నేరేడుచర్ల మండలం రిలే నిరాహార దీక్షలు సందర్భంగా సోమవారం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు యడవల్లి అరుణ్ మాదిగ మాట్లాడుతూ రిలే .నిరాహార దీక్షలు సోమవారం ఐదు వ రోజుకు చేరుకున్నాయి వర్గీకరణ ఆమోదం అయ్యేవరకు ప్రభుత్వ ఉద్యోగాలు చేపట్ట వద్దని అప్పటి వరకు దీక్ష కార్యక్రమాలు జరుగుతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ శాఖ అధ్యక్షుడు పాల్వాయి ఉదయ్,ఎమ్మార్పీఎస్ గ్రామ కార్యదర్శి నకిరే కంటి దానియేలు, ఎమ్మార్పీఎస్ కార్యదర్శి తక్కెళ్ళ సందీప్, వికలాంగుల అధ్యక్షుడు పల్లెపంగా వెంకన్న, వికలాంగుల అధ్యక్షుడు అవురేండ్ల ప్రదీప్,విజయ్,మధు,నవీన్,దాసు,శ్రీరాములు,పాల్గొన్నారు.



# నూతన వస్త్రాల పంపిణీ కార్యక్రమం..

**- సుప్రియ రెడీమేడ్ మిర్యాలగూడ వారు సౌజన్యంతో.**

నేరేడుచర్ల మార్చి 17/నిజం చెపుతాం న్యూస్: నేరేడుచర్ల మండలం దాసారం గ్రామ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నూతన వస్త్రాల పంపిణీ కార్యక్రమం సోమవారం లయన్స్ క్లబ్ అధ్యక్షులు జిలకర రామస్వామి మాట్లాడుతూ నిరుపేద విద్యార్థిని విద్యార్థులకు దాసారం ప్రాథమిక పాఠశాలలో సుప్రియ డ్రెస్సెస్ మిర్యాలగూడ ఆర్థిక సాయం వారి సౌజన్యంతో సుమారు 10000 వేల రూపాయల విలువ గల నూతన వస్త్రాల పంపిణీ చేయడం జరిగింది వారికి మా లయన్స్ క్లబ్ తరపున ప్రత్యేక ధన్యవాదములు లయన్స్ క్లబ్ అనేది సేవా మార్గంతో పనిచేస్తుంది లయన్స్ క్లబ్ విద్యారంగానికి వైద్య రంగానికి నిరుపేదలకు ప్రాధాన్యత నిస్తుంది విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పిన పాఠ్యాంశాలు శ్రద్ధగా విని ఇంగ్లీష భాషను చక్కగా నేర్చుకోవాలని కోరనైనది ఈ కార్యక్రమంలోపాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వీణ రాణి, ఉపాధ్యాయులు బుర్రి పుల్లయ్య,ఎడవెల్లి సత్యనారాయణ రెడ్డి, లయన్స్ క్లబ్ సభ్యులు చిత్రం విశ్వనాథ్, ఉప్పాల లక్ష్మారెడ్డి, సరికొప్పుల నాగేశ్వరరావు, చిలక రాజ్ శ్రీనివాస్, గ్రామస్తులు రమ్య తదితరులు పాల్గొన్నారు.




# పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మార్చు 17 (నిజం చెబుతాం) టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేకర్ నాచారం డివిజన్లోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలలో పదవ తరగతి చదువుతూ ఈ నెల 21వ తారీఖున జరగబోయే పరీక్షలకు పరీక్ష సామాగ్రిని ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా విద్యార్థులందరికీ ఎగ్జామ్ పాడ్ పెన్ను పెన్సిల్ షార్ప్నర్ రబ్బర్ స్కేల్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇందిరా స్కూల్ ప్రిన్సిపల్ అప్సర్ బారాసా నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

# మద్యం సేవించి వాహనాలు నడపరాదు. ఏఎస్ఐ అంజీలయ్య.

నారాయణపేట జిల్లా ప్రతినిధి మార్చి 17 (నిజం చెపుతాం)జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలో ఆదివారం ఏఎస్ఐ. అంజీలయ్య ఆధ్వర్యంలో పట్టణ పోలీసులు ముమ్మరంగా వాహనాల తనిఖీ లు నిర్వహించారు. పలు వాహనదారులకు బ్రీత్ అనలైజర్ తో డ్రంకన్ కండిషన్ తనిఖీ చేసి 05 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేశామని ఏఎస్ఐ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపరాదని మద్యం సేవించి వాహనాలు నడిపితే రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోయే అవకాశం ఉంటుందని తెలిపారు.వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపరాదు అని వాహనదారులకు సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారికి జరిమానా తో పాటు జైల్ శిక్ష విధించడం జరుగుతుందని, మద్యం సేవించిన కేసులు పునరావృత్తం అయితే వాహనాన్ని సీజ్ చేయడం జరుగుతుందని డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా శ్రీకృష్ణుడి విగ్రహావిష్కరణ మరియు శ్రీ గోమాత కల్యాణం



నారాయణపేట జిల్లా ప్రతినిధి మార్చి 17 ( నిజం చెపుతాం)జిల్లా కేంద్రంలోని సుభాష్ రోడ్ లో గల శక్తి పీఠంలో ఆదివారం పూజ్యశ్రీ డా.స్వామి శాంతనంద పురోహిత్ ఆధ్వర్యంలో శక్తిపీఠం సురభి గోశాల 5వ వార్షికోత్సవం, మొట్టమొదటిసారిగా శ్రీ గోమాత కళ్యాణం కార్యక్రమం వైభవంగా నిర్వహించారు.గోమాత సీమంతం మరియు గోవత్స డోలారోహణము గోశాల లో శ్రీకృష్ణుని విగ్రహ స్థాపన మరియు సురభి హోమము మహాలక్ష్మీ హోమాలు వేద పండితుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ ఈ సందర్భంగా శాంతానంద్ స్వామీజీ మాట్లాడుతూ నారాయణపేట ను ధర్మ నగరిగా మార్చడమే తమ సంకల్పం అని అందుకు మీ సహాయ సహకారాలు ఎల్లవేళలా ఇలాగే ఉండాలని విన్నవించారు. ఈ నెల 1న , దేశ రాజధాని ఢిల్లీలో అమేరికన్ మేనేజ్ మెంట్ యూనివర్సిటీ ద్వారా గౌరవ డాక్టరేట్ పట్టాను అందుకున్న శుభసందర్భంగా శక్తి పీఠం వ్యవస్థాపకులు పూజ్యశ్రీ డా|| స్వామి శాంతానంద పురోహిత్ కి మహేశ్వరి సమాజము, ఆర్యవైశ్య సమాజం, శక్తిపీఠం కమిటీ సభ్యులు పూజ్యశ్రీ డాక్టర్. స్వామి శాంతానందని ఘనంగా సన్మానించారు. తదనంతరం అన్నదాన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# ఉప్పల్ డివిజన్ అధ్యక్షుడిగా మారినేని ఫణిందర్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ మార్చి 17 (నిజం చెబుతాం )నిజం చెబుతాం పత్రికకు భారీ స్పందన, భారతీయ జనతా పార్టీ ఉప్పల్ డివిజన్ అధ్యక్షుడిగా మార్నేని ఫణిందర్ నియమించినట్లుగా తెలుస్తుంది, గత కొద్ది కాలంగా బిజెపి ఉప్పల్ డివిజన్ అధ్యక్షుల విషయంలో తర్జన మర్జన జరుగుతూ ఎలక్షన్లో జరిగిన కూడా అత్యధిక ఓట్లు వచ్చిన అభ్యర్థిని ప్రకటించకపోవడం శోచనీయం,



ఎట్టకేలకు రాష్ట్ర కార్యాలయం ఉ ప్పల్ డివిజన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షునిగా మారినేని నాగేందర్ ను ప్రకటించడం అర్హదాయకం అని బిజెపి కార్యకర్తలు అంటున్నారు, ఈ సందర్భంగా మార్నింగ్ ఫణిందర్ మాట్లాడుతూ సహకరించిన బిజెపి సీనియర్ నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు ధన్యవాదాలు తెలియజేశారు,

# వర్గీకరణ తరువాతే ఉద్యోగ నియామకాలు చేపట్టాలి

**- ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి విజయ్.**



నారాయణపేట జిల్లా ప్రతినిధి మార్చి 17 (నిజం చెపుతాం)రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీలకు అన్యాయం చేయకుండా ఎస్సీ వర్గీకరణ అమలు చేశాకే ఉద్యోగాల భర్తీ చేపట్టాలని బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్.విజయ్ కుమార్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న గ్రూప్ 1,2,3 ఉద్యోగాల భర్తీ చేపట్టాలని అన్నారు.దేశంలోనే మొట్టమొదటిగా అన్ని రాష్ట్రాల కన్నా ముందు తెలంగాణలో ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తామన్న సి ఎం.రేవంత్ రెడ్డి మాటకు కట్టుబడి ఉండాలని అన్నారు.కానీ మాట తప్పి ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేయకుండానే ఉద్యోగాల భర్తీ కి చర్యలు తీసుకుంటుందడం ఎస్సీ లను మోసం చేయడమే ననివిమర్శించారు.ఇప్పటికైనా ఈ అసెంబ్లీ సమావేశా ల్లోనే ఎస్సీ వర్గీకరణ కు ఆమోదం పొంది ఉద్యోగ నియామకాలు చేపట్టాలనీ డిమాండ్ చేశారు.లేకపోతే ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్య క్షుడు మంద కృష్ణ మాదిగ పిలుపుతో ఆందోళన ఉద్యృ తం చేస్తామనిహెచ్చరించారు.

# ఐపిఎల్-2025 క్రికెట్ పోటీల కు సర్వం సిద్ధం...

**- అభిమానులకు అసౌకర్యం కలగకుండా క్రికెట్ మ్యాచ్ ల నిర్వహణకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు, సీపీ సుధీర్ బాబు ఐపిఎస్**

**- 21 వరకు ఉప్పల్ రాజీవ్ గాంధీ స్టేడియంలో 9 ఐపీఎల్ మ్యాచ్లను నిర్వహణ,**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మార్చి 17 (నిజం చెబుతా%శీ%)ఉప్పల్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ స్టేడియంలో త్వరలో జరగనున్న 18వ ఎడిషన్ టాటా ఐపీఎల్ 2025 క్రికెట్ పోటీల నిర్వహణకు సంబంధించిన భద్రతా ఏర్పాట్ల గురించి రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు ఐపిఎస్ నేరేడ్ మెట్ లోని రాచకొండ కార్యాలయంలో డీసీపీలు, ఏసిపిలు, హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ప్రతినిధులు, ఉప్పల్ స్టేడియం అధికారులు మరియు సన్ రైజర్స్ టీమ్ ప్రతినిధులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ సుధీర్ బాబు ఐపీఎస్ మాట్లాడుతూ, రాచకొండ కమిషనరేట్ పరిధిలో జరగనున్న మ్యాచ్ ల నిర్వహణకు అవసరమైన అన్ని రకాల సెక్యూరిటీ పరమైన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. భద్రతాపరమైన ఉల్లంఘనలకు మరియు అవాంఛనీయ సంఘటనలకు అవకాశం ఇచ్చే ల్యాప్ టాప్ లు, ఎలక్ట్రానిక్ పరికరాలు, అగ్గిపెట్టెలు, పదునైన వస్తువులు, బయట నుంచి తెచ్చే తినుబండారాలు, వాటర్ బాటిల్స్ వంటి వాటిని స్టేడియంలోనికి ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించ కూడదని అధికారులను ఆదేశించారు. భారీ సంఖ్యలో క్రికెట్ అభిమానులు హాజరయ్యే అవకాశం ఉండటం వల్ల ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని, కార్లు మరియు ద్విచక్ర వాహనాలకు విశాలమైన పార్కింగ్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. సాధారణ వాహనదారుల రాకపోకలకు ఎటువంటి ఇబ్బందులూ లేకుండా, ఉప్పల్ ప్రధాన రహదారి మీద ట్రాఫిక్ జామ్ ఏర్పడకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. స్టేడియం చుట్టూ దాదాపు 450 సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయనున్నట్లు, వాటి ద్వారా స్టేడియం పరిసరాలను ఎలక్ట్రానిక్ నిఘా నీడలో ఉంచనున్నట్లు, ప్రతీ ఒక్కరి కదలికలూ సీసీటీవీ కెమెరాల్లో నిక్షిప్తం అవుతాయని పేర్కొన్నారు. సివిల్, ట్రాఫిక్, రిజర్వ్ పోలీసులు, ఎస్ఓటి వంటి పలు విభాగాల అధికారులు మరియు సిబ్బంది బందోబస్తు విధుల్లో ఉంటారని తెలిపారు. టికెట్ల పంపిణీలో ఎటువంటి గందరగోళం లేకుండా చూడాలని ఐపీఎల్ నిర్వహణ బృందానికి సూచించారు. స్టేడియం ప్రవేశ మార్గాల్లో అనుమతి లేని వీధి వ్యాపారులను అనుమతించ కూడదని, స్టేడియం లోపల ఆహార పదార్థాలను, శీతల పానీయాలను విక్రయించేవారు ఒకే రకమైన దుస్తులను ధరించాలని సూచించారు.ఈ సమావేశంలో డిసిపి మల్కాజ్ గిరి పద్మజ ఐపిఎస్, డిసిపి క్రైమ్ అరవింద్ బాబు, డిసిపి అడ్మిన్ ఇందిర, డీసీపీ స్పెషల్ బ్రాంచ్ జి.నరసింహారెడ్డి, ట్రాఫిక్ డిసిపి మల్లారెడ్డి, డిసిపి ఎస్ఓటి రమణారెడ్డి, డిసిపి హెడ్ క్వార్టర్ శ్యాంసుందర్, అడిషనల్ డీసీపీలు, ఏసీపీలు, ఐపిఎల్ ప్రతినిధులు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# చిలుక నగర్ డివిజన్ బిజెపి అధ్యక్షునిగా దత్త సాయి

**- రాష్ట్ర బిజెపి కార్యాలయం అధికారికంగా ప్రకటన,**

**- పార్టీలో పని చేసే ప్రతి కార్యకర్తకు గుర్తింపు**

**- సహకరించిన సీనియర్ నాయకులకు ధన్యవాదాలు**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మార్చి 17( నిజం చెబుతాం )చిలుక నగర్ డివిజన్ బిజెపి అధ్యక్షులుగా దత్త సాయి ని నియమిస్తూ బిజెపి మేడ్చల్ జిల్లా ఎన్నికల అధికారి టి. ఆచారి అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులుగా ఎన్నికైన దత్త సాయి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి అధిష్టాన వర్గం డివిజన్ అధ్యక్షునిగా నియమించినందుకు పార్టీ సీనియర్ నాయకులకు, జిల్లా నాయకులకు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. డివిజన్లో పార్టీ ప్రతిష్ట కోసం పనిచేస్తానని, అధిష్టాన వర్గం నిర్ణయించే ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అవసరమైన కార్యక్రమాలు చేపడతానన్నారు. గ్రేటర్ ఎన్నికల సమయానికి డివిజన్లో పార్టీని మరింత బలోపేతం చేయడానికి అవసరమైన కార్యక్రమాలు చేపడతానని వెల్లడించారు. పార్టీ కోసం పనిచేసే ప్రతి నాయకుడిని పార్టీ గుర్తిస్తుందని అనడానికి తన నియామకమే ఒక ఉదాహరణ అని పేర్కొన్నారు. డివిజన్లోని అందరి సీనియర్ నాయకులను కలుపుకొని ముందుకు వెళ్తానన్నారు.

# మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం..

**- నిరసన వ్యక్తం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.**



నారాయణపేట జిల్లా ప్రతినిధి మార్చి 17 ( నిజం చెపుతాం)తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ పై అసెంబ్లీలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే మాజీ మంత్రి జి.జగదీశ్వర్ రెడ్డి చేసిన అణుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ టిపిసిసి మరియు ఎమ్మెల్యే డా. చిట్టెం. పర్ణిక రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో నారాయణపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శివారెడ్డి మరియు పట్టణ అధ్యక్షుడు ఎండి సలీంల ఆధ్వర్యంలో పార్టీ నాయకులు మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ శివారెడ్డి, పట్టణ అధ్యక్షులు ఎండి సలీంలు మాట్లాడుతూ స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన టిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి వెంటనే స్పీకర్ కు క్షమాపణలు చెప్పాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. అధికారం కోల్పోయిన బి ఆర్ఎస్ పార్టీ నాయకులకు అహంకారం తగ్గలేదన్నారు. దళితులను కించపరిచే విధంగా మాట్లాడుతున్నా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వారికి మద్దతుగా వత్తాసు పలకడం సిగ్గుచేటన్నారు. దళిత బిడ్డను అసెంబ్లీ స్పీకర్ స్థానంలో కాంగ్రెస్ పార్టీ కూర్చోబెడితే ఓర్వలేని తనంతో స్పీకర్ ను కించపరిచే విధంగా మాట్లాడడం ఇది దొరల అహంకారానికి నిదర్శనం అన్నారు.స్పీకర్ కు వెంటనే జగదీశ్వర్ రెడ్డి క్షమాపణ చెప్పాలని లేకపోతే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎక్కడికక్కడ మాజీ మంత్రిని మరియు బిఆర్ ఎస్ నాయకులను తిరగనియ్యకుండా అడ్డుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కోట్ల. మధుసూదన్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు మహేష్, సతీష్ గౌడ్, రమేష్,సూర్యకాంత్,ఆర్టీఏ బోర్డు మెంబెర్ పోషల్ రాజేష్,మార్కెట్ డైరెక్టర్ బోయ శరణప్ప, యూసుఫ్ తాజ్,పళ్ళ అనిల్,బండగొండ రాంచందర్,రామ్ గోపాల్,ఎరకలి వెంకటయ్య, మసి పవన్, సునీల్,మాజీద్ పాషా,జనార్దన్,తదితరులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్ దారి దోపిడీలో నిందితులను పట్టుకున్న పోలీసులు

కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం నిజం న్యూస్ 17 మార్చినిజాంసాగర్ మండలంలో గత రెండు రోజుల క్రితం జరిగిన అటో డ్రైవర్ దారి దోపిలో పట్టుకున్న నిందితులను నిజాంసాగర్ పోలీసులు ఎట్టకేలకు ఛేదించారు. బాన్సువాడ రూరల్ సీఐ రాజేష్ తెలిపిన వివరాల ప్రకారం..కల్హేర్ మండలానికి చెందిన మేదరి భుమవ్వ తన కూతురు ఇంటికి అచ్చంపేట్ లో పూజ ఉందని నిజాంసాగర్ బస్టాండ్ వద్ద వాహనాల కొరకు వేచి ఉండగా ఒక ఆడమనిషి ఒక మగ మనిషి ఇద్దరు ఒక ఆటోలో వచ్చి బస్టాండ్ ముందర ఆగి ఉన్నారు. భుమవ్వ ఆటో అచ్చంపేట వెళ్తుందా అని అడిగి ఆటోలో వెళ్ళగా ఆటోలో ఉన్న వ్యక్తులు భూమవ్వను నేషనల్ హైవే 161 బాచేపల్లి శివారులో కి తీసుకెళ్లి బలవంతంగా ఆమె మెడలో నుండి బంగారం పుస్తే, గుండ్లు, చెవి నాగులు, చేతి రెట్ట కడియాలు దొంగిలించుకుని పారిపోయినట్లు పేర్కొన్నారు.దీంతో బాధితురాలి పిర్యాదు మేరకు కేసును దర్యాప్తు చేపట్టిన పోలీసులు..సోమవారం బాన్సువాడ రూరల్ సీఐ టి. రాజేష్ తన సిబ్బందితో బొగ్గు గుడిసె ఎక్స్ రోడ్ నందు వెహికల్ చెకింగ్ చేస్తుండగా ఒక ఆటో అక్కడి నుండి పోలీసులను చూసి పారిపోతుండగా పట్టుకొని వారిని విచారించగా అందులో ఉన్న పోలో జాక్సన్ సుందర్ రాజు , వడ్డే లక్ష్మి లు ఈ రోజులాగే 15వ తేదీ నాడు నిజాంసాగర్ నకు ఆటో లో వచ్చి ఒక ముసలి ఆడమనిషిని బాచేపల్లి శివారులోకి తీసుకెళ్లి ఆమె దగ్గర నుండి బంగారము, వెండి దొంగిలించినామని ఒప్పు ఒప్పుకొన్నట్లు తెలిపారు. దీంతో దొంగిలించిన వెండి, బంగారు ఆభరణాలు పోలీసులు స్వాధీనం చేసుకోని వాటితో పాటు ఆటో కూడా జప్తు చేసినట్లు పేర్కొన్నారు.అదేవిధంగా ఇద్దరు నేరస్తులను కోర్టు నందు హాజరు పరిచినట్లు తెలిపారు. ఈ కేసు ఛేదనలో ప్రతిభ కనబరిచిన నిజాంసాగర్ ఎస్సై శివకుమార్, సిబ్బంది శ్యామ్, మహేష్ లను బాన్సువాడ రూరల్ సీఐ రాజేష్ అభినందించారు.

# నేడు అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లొద్దు

**- 202 మండలాల్లో వడగాల్పుల హెచ్చరికలు**

**- హెచ్చరికలు జారీ చేసిన విపత్తుల నిర్వహణ సంస్థ**

**- అనకాపల్లి జిల్లా నాతవరంలో అత్యధికంగా 42.1 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు**

ఈసారి భానుడు చెలరేగిపోతున్నాడు. వేసవి ప్రారంభానికి ముందే గుబులు పుట్టిస్తున్నాడు. మార్చి ముగియక ముందే ఉష్ణోగ్రత 42 డిగ్రీలు దాటేసింది. దీంతో బయటికి రావాలంటే జనం భయపడుతున్నారు. ముమ్ముందు ఎండలు మరింత మండిపోతాయని వాతావరణశాఖ అధికారులు చెబుతున్నారు. ఇక నేడు రాష్ట్రంలోని 202 మండలాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ కూర్మనాథ్ తెలిపారు.విజయనగరం జిల్లాలోని 15 మండలాలు, పార్వతీపురం మన్యంలో 12, శ్రీకాకుళంలో 8 మండలాల్లో తీవ్ర వడగాల్పులు ఉండే అవకాశం ఉందని పేర్కొన్నారు. అలాగే, పల్నాడు జిల్లాలో 19 మండలాలు, తూర్పుగోదావరిలో 19, అనకాపల్లిలో 16, శ్రీకాకుళంలో 16, కాకినాడలో 15, గుంటూరులో 14, ఏలూరులో 13, కృష్ణాలో 10, విజయనగరంలో 10, అల్లూరి సీతారామరాజు జిల్లాలో 9, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 9, ఎన్టీఆర్ జిల్లాలో 8, పార్వతీపురం మన్యంలో 3, పశ్చిమ గోదావరిలో 3, విశాఖలో 2, బాపట్ల జిల్లాలో ఒక మండలంలో వడగాలులు వీస్తాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దని సూచించారు. నిన్న అనకాపల్లి జిల్లా నాతవరంలో అత్యధికంగా 42.1 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు కాగా, నంద్యాల జిల్లా రుద్రవరంలో 41.4 డిగ్రీలు, విజయనగరం జిల్లా పెదనందిపల్లిలో 41.8 డిగ్రీలు, ప్రకాశం జిల్లా గొల్లవిడిపి, కర్నూలు జిల్లా లద్దగిరిలో 41.4, పార్వతీపురం మన్యం జిల్లా పాచిపెంట, అయ్యప్పపేటలో 41 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

# హరి హర క్షేత్రం, చిలుకానగర్ శ్రీ చిలుకశ్వేర అంజనేయ గాయత్రి మాత దేవాలయం ఆర్థిక సహాయం అందించిన నలంద పాఠశాల యాజమాన్యం





మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్మార్చి 17 (నిజం చెబుతాం)చిల్కానగర్ శివాలయం పునః నిర్మాణానికి చిల్కానగర్ వాస్తవ్యులు ,శ్రీ నలంద పాఠశాల యజమానులు పూస విజయలక్ష్మి అశోక్ రూ||లు 5,01,116/- (రూ||లు ఐదు లక్షల ఒక వేయి నూట పదహార్లు) విరాళం ప్రకటించారు, అందులో భాగంగా ఈరోజు రూ//లు 1,00,000 (రూ||లు ఒక లక్ష) ఆలయకమిటీ సభ్యులకు అందజేశారు,ఈ సందర్భంగా వారికి కమిటీ ఆధ్వర్యంలో భగవంతుని మంగళ శాసనాలతో పాటు, దంపతులను శాలువతో సన్మానించడం జరిగింది.,ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారి కుటుంబ సభ్యుల దాతృత్వానికి ధన్యవాదాలు తెలియచేస్తూ, ఆ పరమేశ్వరుడు వారికి, వారి కుటుంబ సభ్యులకు ఆయురారోగ్యాలను మరియు అష్టైశ్వర్యాలను ప్రసాదించాలని కోరుకుంటున్నాము,ఆలయకమిటీ అధ్యక్షులు దాసరి కృష్ణ శంబు ప్రసాద్,కోశాధికారి పంతంగి అమృత్ రావు, దేవసాని బాలచందర్ జల్లి మోహన్,దేవాలయ అర్చకులు ఉదయ్ కుమార్ శర్మ,గోనె అంజయ్య పాల్వంచ విట్టల్, సంగి స్వామి యాదవ్, బోడ విద్యాసాగర్ , షామీర్పేట చంద్రయ్య, ఆర్ బాలరామ్ కావాలి నర్సింహ్మా,సకినాల ప్రసాద్ పెండం నాగార్జున,బాలమని , సుల్తాన్ జగన్నాధం,తదితరులు ఉన్నారు.

# హరిహర క్షేత్రం స్లాబు నిర్మాణానికి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆర్థిక సహాయం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మార్చ్ 17 (నిజం చెబుతా%శీ%)హరిహర క్షేత్రం శ్రీ చిలుకశ్వేర అంజనేయు స్వామి శ్రీ గాయత్రి దేవాలయం చిల్కానగర్ శివాలయం పున్నరునిర్మాణం పనుల్లో భాగంగా ముఖ్యమైన కార్యం మొదటి అంతస్తు స్లాబ్ తర్వలో వేయడం జరుగుతుంది. స్లాబ్ నిర్మాణంకోసం అవసరమైన రెడీమిక్స్ కాంక్రీట్ ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఇస్తామని హామీ ఇచ్చారు. అలాగే స్లాబ్ కోరకు అవసరమైన స్టీల్ ను చిల్కానగర్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ఇస్తామని చెప్పారు. అందులో భాగంగా నిన్న ఎమ్మెల్యే మనిషి వంశీ బన్నాల ప్రవీణ్ వచ్చి సెంట్రగ్ స్లాబ్ పనులు పరిశీలించారు. ఈకార్యక్రమంలో ఆలయకమిటీ అధ్యక్షులు దాసరి కృష్ణ, కమిటీ సభ్యులు గోనె అంజయ్య, ఆడెపు అంజయ్య, కావాలి నర్సింహ్మా, బొమ్మ రమేష్, సిక్కరి కృష్ణ, గుర్రాల మల్లేష్ ఉన్నారు.